


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 141 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : నరసరావుపేట సోమవారం 26 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :141 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NARASARAO PETA MON 26 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదు

- భాషా అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం స్టాలిన్ నివాళి
- తమిళనాడులో హిందీకి ఎప్పటికీ స్థానం లేదని స్పష్టీకరణ
- హిందీ రుద్దడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని మరోసారి ఉద్ఘాటన
- అమరవీరులకు నివాళులర్పించిన పళనిస్వామి, విజయ్

- మిగతా 2లో...



## బంకర్ లో దాక్కున్న ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ!

- అమెరికా దాడి చేస్తుందనే భయంతో ఖమేనీ రక్షణకు అధికారుల ఏర్పాట్లు
- టెహ్రాన్ లోని గుర్తుతెలియని ప్రాంతంలో ఉన్న బంకర్ లోకి తరలింపు
- బంకర్ నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలను కలిపేలా ఏర్పాట్లు ఉన్నట్లు సమాచారం

పెన్ పవర్ డెస్క్:ఇరాన్ ను యుద్ధ మేఘాలు కమ్ముకుంటు న్నాయి. అమెరికా సైనిక బలగాలు ఇరాన్ వైపు కదులుతున్నట్లు వార్తలు వెలువడుతు న్నాయి. అగ్రరాజ్యం

- మిగతా 2లో...



# ఏర్పాట్లు ఘనం.. ఫలితం శూన్యం



- సామాన్య భక్తులు సౌకర్యాలు కంటే - వివిప సేవలలో తరించిన జిల్లా అధికారులు
- ప్రచారం ఒకటి.. ఆచరణ మరొకటి
- గంటల తరబడి కదలని క్యూ లైన్లు
- టిక్కెట్లు ఉన్నా దర్శనం దూరం
- వీవీపీ సేవలకే జిల్లా అధికారుల మక్కువ
- చిన్నారులు, వృద్ధులకు తప్పని అవస్థలు
- భక్తుల ఆగ్రహంతో ఉద్రిక్తత
- పోలీసుదేవస్థాన అధికారుల సమన్వయ లోపం
- రథసప్తమి ఘనతను మసకబార్చిన వ్యవస్థలు

**రాష్ట్ర పండుగగా ఐదు రోజుల పాటు ఘనంగా నిర్వహించిన అరసవెల్లి సూర్యనారాయణ స్వామి రథసప్తమి ఉత్సవాలు చివరికి సామాన్య భక్తులకు శ్రమలు, అవస్థలే మిగిల్చాయి. 'సాధారణ భక్తులకే ప్రాధాన్యం' అంటూ ప్రచారం చేసిన జిల్లా యంత్రాంగం, వీఐపీ సేవలకే మొగ్గుచూపడంతో గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడి భక్తులు తీవ్ర అసహనానికి లోనయ్యారు. ఏర్పాట్లు ఘనంగా కనిపించినా, ఫలితం మాత్రం శూన్యంగానే మిగిలిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం/అరసవిల్లి జనవరి 25 :**

కలియుగ ప్రత్యక్ష దైవం అరసవెల్లి సూర్యనారాయణ స్వామి రథసప్తమి ఉత్సవాలు భక్తులకు కష్టాలనే మిగిల్చింది. రథసప్తమి ఉత్సవాలు ఐదురోజులు రాష్ట్ర పండుగుగా ఘనంగా నిర్వహించి, ఉత్సవాలకు సంస్కృత కార్యాక్రమాలతో పాటు వినోద కార్యక్రమాలు ఘనంగా జిల్లా అధికారులు పాలకులు నిర్వహించారు. అంతే కాకుండా రథసప్తమి రోజు స్వామివారి దర్శనానికి వచ్చే సాదారణ భక్తులకు మొదటి ప్రాదాన్యత అని జోరుగా ప్రచారం చేసారు. దీంతో భక్తులు దర్శనాలు సాఫీగా అవుతాయని స్వామివారి దర్శనానికి బారీగా తరలి వచ్చారు. అయితే దర్శనానికి వచ్చిన భక్తులకు అరసవల్లిలో చుక్కలు కనిపించాయి. గంటల తరబడి క్యూ లైన్లలో పడిగాపులు పడాల్సి వచ్చింది. అంతేకాకుండా క్యూలైన్లు గంటల కోలది కదలకపోవడంతో అరసవల్లిలో రథసప్తమి వేళ ఉద్రిక్తత చోటుచేసుకుని భక్తుల ఆగ్రహం జ్వాలలు చెలరేగాయి. టిక్కెట్లు ఉన్నా క్యూ లైన్‌లోకి అనుమతి నిరాకరణ చెయ్యడంతో పాటు ఆలయ అధికారులు సాదారణ భక్తులకు కంటే వీఐపీ సేవలకే ప్రాదాన్యత నివ్వడంతో భక్తులు మండిపడ్డారు. జిల్లా అధికారులు, నాయుకులు గత కొన్ని రోజులుగా ప్రచారంలో సామాన్య భక్తులకే ప్రాదాన్యత అన్న ప్రచారం గాలీ మాటలు గానే మిగిలాయాన్నమాట సర్వత్రా వినిపిస్తోంది. సామాన్య భక్తులను కనీసం పట్టించుకునే దాకాలు ఎక్కడా కనబడలేదు. దీంతో భక్తులు తీవ్రంగా అధికారులు తీరుపై మండిపడ్డారు. అంతేకాక చిన్నారులు, వృద్ధులు క్యూలైన్లలో తీవ్ర అవస్థలు పడినప్పటికీ తమని పట్టించుకునే వారు లేరంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రాష్ట్ర పండగగా ఐదు రోజులుగా జిల్లా అధికారులు, పాలకులు చేసిన హడావుడి కాస్తా వారి హంగులకే తప్పా సామాన్య భక్తులకు సత్వర దర్శనం కల్పించడంలో జిల్లా యంత్రాంగం పూర్తి వైఫల్యం చెందింది. ఇటు పోలీస్ అటు దేవస్థాన అధికారుల సమన్వయ లోపమే గందరగోళానికి ప్రదాన కారణంగా మారిందని ప్రతీనోట వినిపిస్తోంది. జిల్లా అధికారులు తీరుతో ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో భక్తులకు ఇబ్బందులు తప్పలేదు.దీంతో ప్రచారంలో చూపిన రథసప్తమి ఘనత మసకబార్చి భక్తులకు అవ్యవస్థలు మిగిల్చాయని సర్వత్రా వినబడుతుంది.





## కేంద్ర బడ్జెట్‌పై టీడీపీ వ్యూహం..

### ఏపీకి నిధులు రాబట్టాలని ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం

- పార్లమెంటు బడ్జెట్ సమావేశాలపై టీడీపీ ఎంపీలతో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీకి అత్యధిక నిధులు రాబట్టాలని ఎంపీలకు స్పష్టమైన ఆదేశం
- అమరావతికి రెండో విడత నిధులు, పోలవరం పూర్తికి సహకారం కోరాలని సూచన
- విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన జిల్లాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని పిలుపు

- మిగతా 2లో...

## సిక్కు తలపాగా ధరించిన పవన్ కల్యాణ్..

- మహారాష్ట్ర సీఎం ఫడ్నవిస్‌తో కలిసి నాందేడ్ గురుద్వారాను సందర్శించిన పవన్ కల్యాణ్
- గురు గోవింద్ సింగ్ సమాధి మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు, చాదర్ సమర్పణ
- పవన్ కల్యాణ్‌ను ఘనంగా సత్కరించిన గురుద్వారా కమిటీ
- గురు తేగ్ బహదూర్ 350వ షాహిదీ సమాగమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి
- ఆయన త్యాగం తరతరాలకు స్ఫూర్తినిస్తుందన్న పవన్ కల్యాణ్

- మిగతా 2లో...



## 'మన్ కీ బాత్' లో అనంతపురం గురించి ప్రస్తావించిన ప్రధాని మోదీ

- మన్ కీ బాత్ లో అనంతపురం ప్రజల జల సంరక్షణ కృషిని ప్రశంసించిన మోదీ
- 10కి పైగా జలాశయాల పునరుద్ధరణ, 7 వేల మొక్కలు నాటారని అభినందన
- దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని కితాబు




పెన్ పవర్ డెస్క్:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా ప్రజల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నప్పటికీ, అక్కడి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జల సంరక్షణలో చూపిస్తున్న చొరవ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కరవుకు చిరునామాగా మారిన ప్రాంతంలో సామూహిక కృషితో మార్పు తీసుకువస్తూ

- మిగతా 2లో...

## ప్రభుత్వ జీతం నాకు వద్దు.. ఒక్క రూపాయి కూడా తీసుకోను

### మంతెన సంచలన నిర్ణయం

- ఏపీ ప్రభుత్వ యోగా, నేచురోపతి సలహాదారుగా నియమితులైన మంతెన
- క్యాబినెట్ హోదా ఉన్నా జీతం, సౌకర్యాలు తీసుకోబోనని ప్రకటన
- సీఎం చంద్రబాబు ముందు కఠిన నిబంధనలు పెట్టిన మంతెన సత్యనారాయణ రాజు
- ప్రభుత్వ ధనం ప్రజలదని, దాన్ని స్వీకరించనని స్పష్టీకరణ
- నిస్వార్థ సేవ చేయాలన్న మంతెన నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు

- మిగతా 2లో...





## ఎవరికీ తలవంచం

పెన్ పవర్ డెస్క్:తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమిళగ వెట్రి కళగం (టీవీకే) ఒంటరిగానే విజయం సాధిస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ పేర్కొన్నారు. మరికొద్ది నెలల్లో జరిగేది ఎన్నికల పోరు కాదని.. ప్రజాస్వామ్య యుద్ధమన్నారు. మహాబలిపురంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.

- మిగతా 2లో...

## జగన్‌కు ఆ అర్హతే లేదు

### మంత్రి నిమ్మల ఆగ్రహం

పెన్ పవర్ డెస్క్: రాజకీయాల్లో పార్టీని నడిపే అర్హత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. జగన్ పాదయాత్రపై ఆయన స్పందించారు. జగన్ పాదయాత్ర చేస్తోంది జనం కోసం



- మిగతా 2లో...




## సినీ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ లకు 'పద్మశ్రీ'...

### మొత్తం 113 మంది 'పద్మశ్రీ'అవార్డులు

- కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి పద్మ పురస్కారాల ప్రకటన
- వివిధ రంగాలకు చెందిన 113 మంది ప్రముఖులకు పద్మశ్రీ అవార్డులు
- తెలుగు రాష్ట్రాల నుంచి మురళీ మోహన్, దీపికా రెడ్డి, గద్దె రాజేంద్ర ప్రసాద్‌లకు పురస్కారం
- మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్, రామారెడ్డి మామిడిలకు గౌరవం
- క్రీడాకారులు రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్‌లకు పద్మశ్రీ

పెన్ పవర్ డెస్క్:ప్రముఖ సినీ నటులు, నటకిరీటి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, సీనియర్ నటుడు, మాజీ ఎంపీ మాగంటి మురళీ మోహన్‌లకు ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారం లభించింది. కళారంగంలో వారు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం వారిని ఈ అత్యున్నత పౌర పురస్కారంతో గౌరవించింది. 2026 సంవత్సరానికి గాను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర

- మిగతా 2లో...

## ఎడిటర్ వ్యూ

# పాదయాత్ర అసలు ప్లాన్ అదేనా? వ్యూహం వర్కవుట్ అవుతుందా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు కేంద్రంలో పట్టు సడలలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా జగన్ పై ఉన్న కేసులు రవ్వంత కూడా కదలడం లేదు. అందులో టీడీపీ కేంద్రంలో ప్రధాన భాగస్వామిగా ఉంది. టీడీపీ వల్లనే కేంద్రంలో బీజేపీ మనుగడ కొనసాగుతుంది. అయినా సరే కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవడంలో మాత్రం చంద్రబాబు విఫలమవుతున్నారు. జగన్ అది అడ్వాంటేజీగా తీసుకున్నారు. రెండేళ్లు గడిచిపోతుంది. మరో ఏడాదిన్నరలో జగన్ పాదయాత్రను ప్రారంభించబోతున్నారు. పాదయాత్ర మొదలయితే ఇక కేసుల్లో కదలిక ఉండటం కష్టమేనని అందరికీ తెలుసు. పాదయాత్ర సమయంలో కేసులను కదిలించి లేనిపోని సానుభూతిని కూటమి కొని తెచ్చుకోలేదు.

### అదే జగన్ ధీమా...

అందుకే జగన్ ధీమాగా ఉన్నట్లు కనపడుతుంది. మరొకవైపు పాదయాత్ర ఈసారి సుదీర్ఘంగా కొనసాగించాలని జగన్ నిర్ణయించుకున్నారు. దాదాపు ఏడాదిన్నరకు పైగానే ఆయన జనంలో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు. జగన్ పాదయాత్రకు ఏదైనా అడ్డంకులు కల్పించినా, నిబంధనల పేరుతో అడ్డు చెప్పినా గత యువగళం పాదయాత్ర తరహాలో మరొకసారి ఏపీలో జగన్ కు అనుకూలంగా సెంటిమెంట్ రాసుకుంటుంది. అందుకే జగన్ పాదయాత్రకు దిగారు. తన పాదయాత్రకు ఏ మాత్రం అడ్డంకి సృష్టించినప్పటికీ అది తనకు, తన పార్టీకి అనుకూలంగా మారుతుందని జగన్ అంచనా వేస్తున్నారు. సానుభూతి కోసం జగన్ ఖచ్చితంగా ప్రయత్నించే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి.

### పాదయాత్ర మొదలయితే...

మరొకవైపు ఇప్పటికే క్యాడర్, లీడర్లు బయటకు వస్తున్నారు. ఇక పాదయాత్ర మొదలయితే మరింత ఉధృతి మొదలవుతుంది. అప్పుడు కేసుల పేరుతో ఏం చేసినా అది జగన్ కు అడ్వాంటేజీగా మారుతుందన్న అంచనాలున్నాయి. జగన్ కూడా అదే కోరుకుంటున్నాడు. తనపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసి జైల్లో పెడితే చంద్రబాబు తరహాలో సానుభూతి వర్క్ అవుట్ అవుతుందని ఆశిస్తున్నారు. కానీ జగన్ స్ట్రాటజీ తెలిసిన చంద్రబాబు రాష్ట్రం నుంచి కాకుండా తమ చేతులకు మట్టి అంటకుండా కేంద్ర దర్యాప్తు సంస్థల చేత అరెస్ట్ చేయించాలన్న ఆలోచన చేసినా కూటమిలో బీజేపీ కూడా భాగస్వామి కాబట్టి అది కూడా జగన్ కు సానుకూలమైన అంశమే. అందుకే జగన్ ఈ వ్యూహానికి తెరతీశారు. చంద్రబాబు మాత్రం జగన్ కేసుల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకు రావడంలో విఫలమయ్యారన్న ముద్ర ఇప్పటికే టీడీపీ క్యాడర్ లో పడింది. మరి చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

## బంకర్ లో దాక్కున్న ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ!

- మొదటి పేజి తరువాయి

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దావోస్ వేదికగా ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇరాన్ ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. అమెరికా దాడి చేసే అవకాశం ఉండడంతో తమ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీని కాపాడుకోవడానికి చర్యలు చేపట్టారు. ఖమేనీని గుర్తుతెలియని ప్రాంతంలో ఉన్న బంకర్ లోకి తరలించినట్లు సమాచారం. టెహ్రాన్ లోనే ఈ బంకర్ ఉన్నప్పటికీ కొంతమంది ఉన్నతాధికారులకు తప్ప అది ఎక్కడుందనే విషయం ఎవరికీ తెలియదని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అయితే, ఖమేనీని ఉంచిన బంకర్ నుంచే టెహ్రాన్ లోని వివిధ ప్రాంతాలకు వెళ్లేలా పలు సొరంగాలకు అనుసంధానించినట్లు తెలుస్తోంది. సుప్రీం లీడర్ గా తన ఆఫీసు విధులు నిర్వర్తించేందుకు వీలుగా తన చిన్న కుమారుడు మసూద్ ఖమేనీకి బాధ్యతలు అప్పగించారని ఇరాన్ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో కార్యనిర్వాహక వర్గంతో సమన్వయ పనులు కూడా ఆయనే చూడనున్నట్లు తెలిపాయి. అయితే, ఈ వార్తలను ఇరాన్ ప్రభుత్వ వర్గాలు అధికారికంగా ధృవీకరించలేదు.

## తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదు

- మొదటి పేజి తరువాయి

తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదని డీఎంకే అధినేత, సీఎం ఎం.కె. స్టాలిన్ స్పష్టం చేశారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 'భాషా అమరవీరుల దినోత్సవం' సందర్భంగా గతంలో హిందీ వ్యతిరేక ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన వారిని ఆయన స్మరించుకున్నారు. హిందీని బలవంతంగా రుద్దడాన్ని తమ రాష్ట్రం ఎప్పటికీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా స్టాలిన్ చెన్నైలోని భాషా అమరవీరులు తలముత్తు, నటరాజన్ స్మారకం వద్ద నివాళులర్పించారు. అనంతరం సీఎండీఏ భవనంలో వారి విగ్రహాలను ఆవిష్కరించారు. "తమిళ భాషను ప్రాణంలా ప్రేమించే రాష్ట్రం, హిందీ రుద్దడాన్ని ఐక్యంగా ఎదుర్కొంది. ప్రతిసారీ అదే తీవ్రతతో నిరసన తెలిపింది" అని స్టాలిన్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందీ వ్యతిరేక ఉద్యమ చరిత్ర, డీఎంకే నేతలు సీఎన్ అన్నాదురై, ఎం. కరుణానిధి పాత్రను వివరిస్తూ ఒక వీడియోను కూడా పంచుకున్నారు. 1964–65 మధ్యకాలంలో హిందీకి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల్లో ఆత్మార్పణం చేసుకున్న వారిని తమిళనాడు 'భాషా అమరవీరులు'గా గౌరవిస్తోంది. కేంద్రం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం-2020 ద్వారా హిందీని రుద్దే ప్రయత్నం జరుగుతోందని డీఎంకే ఆరోపిస్తున్న నేపథ్యంలో తమిళనాడులో తమిళం, ఇంగ్లీష్ అనే ద్విభాషా సూత్రమే అమలవుతోంది. మరోవైపు అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ కూడా భాషా అమరవీరులకు నివాళులు అర్పించారు. "తల్లి తమిళం మా ప్రాణంతో సమానం" అని పళనిస్వామి పేర్కొన్నారు.

# సినీ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ లకు 'పద్మశ్రీ'...

- మొదటి పేజి తరువాయి

హోం మంత్రిత్వ శాఖ శనివారం రాత్రి పద్మ పురస్కారాల జాబితాను విడుదల చేసింది. ఈ ఏడాది మొత్తం 131 మందిని పద్మ అవార్డులు వరించాయి. ఇందులో 5 పద్మ విభూషణ్, 13 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రాజేంద్ర ప్రసాద్, మురళీ మోహన్‌లతో పాటు, మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (కళలు), వెంపటి కుటుంబ శాస్త్రి (సాహిత్యం, విద్య)లకు పద్మశ్రీ లభించింది. తెలంగాణ నుంచి చంద్రమౌళి గడ్డమనుగు (సైన్స్ అండ్ ఇంజనీరింగ్), దీపికా రెడ్డి (కళలు), గూడూరు వెంకట్ రావు (వైద్యం) సహా పలువురు ఈ గౌరవాన్ని అందుకున్నారు.

కళలు, సామాజిక సేవ, సైన్స్, వాణిజ్యం, వైద్యం, విద్య వంటి వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ఏటా ఈ పురస్కారాలను అందజేస్తారు. ఈసారి అవార్డు గ్రహీతలలో 19 మంది మహిళలు, 6 మంది విదేశీ/ఎన్ఆర్ఐలు ఉండగా, 16 మందికి మరణానంతరం ఈ గౌరవం దక్కింది. ఈ పురస్కారాలను మార్చి లేదా ఏప్రిల్ నెలలో రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ప్రదానం చేస్తారు.

### పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికైంది వీరే..

1. ఎ.ఇ. ముత్తునాయగం – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – కేరళ
2. అనిల్ కుమార్ రస్తోగి – కళలు – ఉత్తర ప్రదేశ్
3. అంకే గౌడ ఎం. – సామాజిక సేవ – కర్ణాటక
4. ఆర్మిడా ఫెర్నాండెజ్ – వైద్యం – మహారాష్ట్ర
5. అరవింద్ వైద్య – కళలు – గుజరాత్
6. అశోక్ ఖాడే – వాణిజ్యం, పరిశ్రమలు – మహారాష్ట్ర
7. అశోక్ కుమార్ సింగ్ – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – ఉత్తర ప్రదేశ్
8. అశోక్ కుమార్ హల్దార్ – సాహిత్యం, విద్య – పశ్చిమ బెంగాల్
9. బల్దేవ్ సింగ్ – క్రీడలు – పంజాబ్
10. భగవాన్‌దాస్ రైక్వార్ – క్రీడలు – మధ్యప్రదేశ్
11. భరత్ సింగ్ భారతి – కళలు – బీహార్
12. భిక్ల్యా లడక్యా ధిందా – కళలు – మహారాష్ట్ర
13. బిశ్వ బంధు (మరణానంతరం) – కళలు – బీహార్
14. బ్రిజ్ లాల్ భట్ – సామాజిక సేవ – జమ్మూ మరియు కాశ్మీర్
15. బుద్ధ రష్మి మణి – ఇతరాలు (పురావస్తు శాస్త్రం) – ఉత్తర ప్రదేశ్
16. డాక్టర్ బుధ్రి తాటి – సామాజిక సేవ – ఛత్తీస్‌గఢ్
17. చంద్రమౌళి గడ్డమనుగు – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – తెలంగాణ
18. చరణ్ హెంబ్రామ్ – సాహిత్యం, విద్య – ఒడిశా
19. చిరంజీ లాల్ యాదవ్ – కళలు – ఉత్తర ప్రదేశ్
20. దీపికా రెడ్డి – కళలు – తెలంగాణ
21. ధార్మిక్‌లాల్ చునీలాల్ పాండ్యా – కళలు – గుజరాత్
22. గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్ – కళలు – ఆంధ్ర ప్రదేశ్
23. గఫ్రుద్దీన్ మేవాతి జోగి – కళలు – రాజస్థాన్
24. గంభీర్ సింగ్ యోన్‌జోన్ – సాహిత్యం, విద్య – పశ్చిమ బెంగాల్
25. గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (మరణానంతరం) – కళలు – ఆంధ్ర ప్రదేశ్
26. గాయత్రి బాలసుబ్రమణియన్, రంజని బాలసుబ్రమణియన్ (ద్వయం) – కళలు – తమిళనాడు
27. గోపాల్ జీ త్రివేది – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – బీహార్
28. గూడూరు వెంకట్ రావు – వైద్యం – తెలంగాణ
29. హెచ్.వి. హండే – వైద్యం – తమిళనాడు
30. హాలీ వార్ – సామాజిక సేవ – మేఘాలయ
31. హరి మాధబ్ ముఖోపాధ్యాయ (మరణానంతరం) – కళలు – పశ్చిమ బెంగాల్
32. హరిచరణ్ సైకియా – కళలు – అస్సాం
33. హర్మన్‌ప్రీత్ కౌర్ భుల్లర్ – క్రీడలు – పంజాబ్
34. ఇందర్‌జిత్ సింగ్ సిద్ధూ – సామాజిక సేవ – చండీగఢ్
35. జనార్దన్ బాపురావ్ బోథే – సామాజిక సేవ – మహారాష్ట్ర
36. జోగేష్ దేవిరి – ఇతరాలు (వ్యవసాయం) – అస్సాం
37. జుజెర్ వాసి – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – మహారాష్ట్ర
38. జ్యోతిష్ దేబ్‌నాథ్ – కళలు – పశ్చిమ బెంగాల్
39. కె. పజనివేల్ – క్రీడలు – పుదుచ్చేరి
40. కె. రామసామి – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – తమిళనాడు
41. కె. విజయ్ కుమార్ – సివిల్ సర్వీస్ – తమిళనాడు
42. కబీంద్ర పుర్కాయస్థ (మరణానంతరం) – పబ్లిక్ అఫైర్స్ – అస్సాం
43. కైలాష్ చంద్ర పంత్ – సాహిత్యం, విద్య – మధ్యప్రదేశ్
44. కళామండలం విమల మీనన్ – కళలు – కేరళ
45. కేవల్ కృష్ణన్ థక్రాల్ – వైద్యం – ఉత్తర ప్రదేశ్
46. ఖేమ్ రాజ్ సుంద్రియాల్ – కళలు – హర్యానా
47. కొల్లకల్ దేవకి అమ్మ జి – సామాజిక సేవ – కేరళ
48. కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్ – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – తెలంగాణ
49. కుమార్ బోస్ – కళలు – పశ్చిమ బెంగాల్
50. కుమారసామి తంగరాజ్ – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – తెలంగాణ
51. ప్రొఫెసర్ (డా.) లార్స్-క్రిస్టియన్ కోచ్ – కళలు – జర్మనీ
52. లియుడ్మిలా విక్టోరోవ్నా ఖోఖ్లోవా – సాహిత్యం, విద్య – రష్యా
53. మాధవన్ రంగనాథన్ – కళలు – మహారాష్ట్ర
54. మాగంటి మురళీ మోహన్ – కళలు – ఆంధ్ర ప్రదేశ్
55. మహేంద్ర కుమార్ మిశ్రా – సాహిత్యం, విద్య – ఒడిశా
56. మహేంద్ర నాథ్ రాయ్ – సాహిత్యం, విద్య – పశ్చిమ బెంగాల్
57. మామిడాల జగదీశ్ కుమార్ – సాహిత్యం, విద్య – ఢిల్లీ
58. మంగళా కపూర్ – సాహిత్యం, విద్య – ఉత్తర ప్రదేశ్
59. మీర్ హాజీభాయ్ కసంభాయ్ – కళలు – గుజరాత్
60. మోహన్ నగర్ – సామాజిక సేవ – మధ్యప్రదేశ్
61. నారాయణ్ వ్యాస్ – ఇతరాలు (పురావస్తు శాస్త్రం) – మధ్యప్రదేశ్
62. నరేష్ చంద్ర దేవ్ వర్మ – సాహిత్యం, విద్య – త్రిపుర
63. నీలేష్ వినోద్‌చంద్ర మాండ్లేవాలా – సామాజిక సేవ – గుజరాత్
64. నురుద్దీన్ అహ్మద్ – కళలు – అస్సాం
65. ఓతువార్ తిరుత్తణి స్వామినాథన్ – కళలు – తమిళనాడు
66. డాక్టర్ పద్మ గుర్మెట్ – వైద్యం – లడఖ్
67. పల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి – వైద్యం – తెలంగాణ
68. పోఖిలా లెక్తేపి – కళలు – అస్సాం
69. డాక్టర్ ప్రభాకర్ బసవప్రభు కోరే – సాహిత్యం, విద్య – కర్ణాటక
70. ప్రతీక్ శర్మ – వైద్యం – యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
71. ప్రవీణ్ కుమార్ – క్రీడలు – ఉత్తర ప్రదేశ్
72. ప్రేమ్ లాల్ గౌతమ్ – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – హిమాచల్ ప్రదేశ్
73. ప్రొసెన్‌జిత్ ఛటర్జీ – కళలు – పశ్చిమ బెంగాల్
74. డాక్టర్ పుణ్ణియమూర్తి నటేశన్ – వైద్యం – తమిళనాడు
75. ఆర్. కృష్ణన్ (మరణానంతరం) – కళలు – తమిళనాడు
76. ఆర్.వి.ఎస్. మణి – సివిల్ సర్వీస్ – ఢిల్లీ
77. రబిలాల్ తుడు – సాహిత్యం, విద్య – పశ్చిమ బెంగాల్
78. రఘుపత్ సింగ్ (మరణానంతరం) – ఇతరాలు (వ్యవసాయం) – ఉత్తర ప్రదేశ్
79. రఘువీర్ తుకారాం ఖేడ్కర్ – కళలు – మహారాష్ట్ర
80. రాజస్తపతి కాళియప్ప గౌండర్ – కళలు – తమిళనాడు
81. రాజేంద్ర ప్రసాద్ – వైద్యం – ఉత్తర ప్రదేశ్
82. రామారెడ్డి మామిడి (మరణానంతరం) – ఇతరాలు (పశు సంవర్ధన) – తెలంగాణ
83. రామమూర్తి శ్రీధర్ – ఇతరాలు (రేడియో ప్రసారాలు) – ఢిల్లీ
84. రామచంద్ర గోడ్‌బోలే, సునీత గోడ్‌బోలే (ద్వయం) – వైద్యం – ఛత్తీస్‌గఢ్
85. రతిలాల్ బోరిసాగర్ – సాహిత్యం, విద్య – గుజరాత్
86. రోహిత్ శర్మ – క్రీడలు – మహారాష్ట్ర
87. ఎస్.జి. సుశీలమ్మ – సామాజిక సేవ – కర్ణాటక
88. సంగ్యుసంగ్ ఎస్. పోంగెనర్ – కళలు – నాగాలాండ్
89. సంత్ నిరంజన్ దాస్ – ఇతరాలు (ఆధ్యాత్మికత) – పంజాబ్
90. శరత్ కుమార్ పాత్ర – కళలు – ఒడిశా
91. సరోజ్ మండల్ – వైద్యం – పశ్చిమ బెంగాల్
92. సతీష్ షా (మరణానంతరం) – కళలు – మహారాష్ట్ర
93. సత్యనారాయణ్ నువాల్ – వాణిజ్యం, పరిశ్రమలు – మహారాష్ట్ర
94. సవితా పునియా – క్రీడలు – హర్యానా
95. ప్రొఫెసర్ షఫీ షౌక్ – సాహిత్యం, విద్య – జమ్మూ మరియు కాశ్మీర్
96. శశి శేఖర్ వెంపటి – సాహిత్యం, విద్య – కర్ణాటక
97. శ్రీరంగ్ దేవాబా లాడ్ – ఇతరాలు (వ్యవసాయం) – మహారాష్ట్ర
98. శుభా వెంకటేశ అయ్యంగార్ – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – కర్ణాటక
99. శ్యామ్ సుందర్ – వైద్యం – ఉత్తర ప్రదేశ్
100. సిమాంచల్ పాత్రో – కళలు – ఒడిశా
101. శివశంకరి – సాహిత్యం, విద్య – తమిళనాడు
102. డాక్టర్ సురేష్ హనగవాడి – వైద్యం – కర్ణాటక
103. స్వామి బ్రహ్మదేవ్ జీ మహారాజ్ – సామాజిక సేవ – రాజస్థాన్
104. టి.టి. జగన్నాథన్ (మరణానంతరం) – వాణిజ్యం, పరిశ్రమలు – కర్ణాటక
105. తగా రామ్ భీల్ – కళలు – రాజస్థాన్
106. తరుణ్ భట్టాచార్య – కళలు – పశ్చిమ బెంగాల్
107. టెచి గుబిన్ – సామాజిక సేవ – అరుణాచల్ ప్రదేశ్
108. తిరువారూర్ భక్తవత్సలం – కళలు – తమిళనాడు
109. తృప్తి ముఖర్జీ – కళలు – పశ్చిమ బెంగాల్
110. వీళినాథన్ కామకోటి – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – తమిళనాడు
111. వెంపటి కుటుంబ శాస్త్రి – సాహిత్యం, విద్య – ఆంధ్ర ప్రదేశ్
112. వ్లాదిమిర్ మెస్త్విరిష్విలి (మరణానంతరం) – క్రీడలు – జార్జియా
113. యుమ్నమ్ జాత్రా సింగ్ (మరణానంతరం) – కళలు – మణిపూర్

## సిక్కు తలపాగా ధరించిన పవన్ కల్యాణ్..

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదివారం మహారాష్ట్రలోని ప్రఖ్యాత నాందేడ్ తఖ్త్ సచ్ ఖండ్ గురుద్వారాను సందర్శించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తో కలిసి ఆయన ఈ పర్యటనలో పాల్గొన్నారు. సిక్కుల పదో గురువు గురు గోవింద్ సింగ్ సమాధి మందిరంలో ఇరువురు నేతలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, పవిత్ర చాదర్‌ను సమర్పించారు. గురు తేగ్ బహదూర్ సింగ్ 350వ షాహిదీ సమాగమంలో పాల్గొనేందుకు నాందేడ్ వచ్చిన పవన్ కల్యాణ్, మధ్యాహ్నం సచ్ ఖండ్ గురుద్వారాకు చేరుకున్నారు. గురుద్వారా ఛైర్మన్ డాక్టర్ విజయ్ సత్పాల్ సింగ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా గురుద్వారా ప్రముఖులు పవన్ కల్యాణ్‌కు సంప్రదాయ సిక్కు తలపాగాను అలంకరించారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి ఫడ్నవిస్‌తో కలిసి ప్రధాన మందిరంలోకి ప్రవేశించారు. గురు గోవింద్ సింగ్ సమాధి వద్ద ప్రార్థనలు చేసి, చాదర్ సమర్పించారు. గురుద్వారా గ్రంథీలు పవిత్ర వస్త్రంతో పవన్ కల్యాణ్, ఫడ్నవిస్‌లను ఆశీర్వదించారు. దర్శనం అనంతరం గురుద్వారా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ డొనేషన్ మెషీన్‌ను వారు ప్రారంభించారు. అంతకుముందు, తొలిసారి గురుద్వారాకు విచ్చేసిన పవన్ కల్యాణ్‌ను సిక్కు మత పెద్దలు ఘనంగా సత్కరించారు. గురుద్వారా జ్ఞాపికతో పాటు, సిక్కులు పవిత్రంగా భావించే కిర్పాన్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... "గురు తేగ్ బహదూర్ సింగ్ దేశం మొత్తానికి స్ఫూర్తిప్రదాత. ఆయన చేసిన త్యాగం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుంది. అలాంటి మహనీయుడి షాహిదీ సమాగమంలో పాల్గొనడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను" అని తెలిపారు. సిక్కుల ఐదు అత్యున్నత పీఠాల్లో ఒకటైన ఈ గురుద్వారా పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## ప్రభుత్వ జీతం నాకు వద్దు.. ఒక్క రూపాయి కూడా తీసుకోను

ప్రముఖ యోగా, ప్రకృతి వైద్య నిపుణుడు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు తన ప్రభుత్వ పదవికి సంబంధించి ఒక ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యోగా, నేచురోపతి విభాగం సలహాదారుగా నియమితులైన ఆయన, క్యాబినెట్ హోదా ఉన్నప్పటికీ ప్రభుత్వం నుంచి జీతభత్యాలు గానీ, ఇతర సౌకర్యాలు గానీ స్వీకరించబోనని స్పష్టం చేశారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఆయన తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. గతేడాది డిసెంబర్‌లో సీఎం చంద్రబాబు.. మంతెన సత్యనారాయణ రాజును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించిన విషయం తెలిసిందే. బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రభుత్వం చేపడుతున్న 'సంజీవని' వంటి ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేందుకు ఆయన సలహాలు తీసుకోవాలని సీఎం భావించారు. ఈ నేపథ్యంలో మంతెనతో సీఎం చంద్రబాబు దాదాపు 20 నిమిషాల పాటు చర్చించి, పదవిని చేపట్టాలని కోరారు. అయితే, ఈ పదవిని స్వీకరించడానికి తాను మొదట విముఖత చూపినట్లు మంతెన తెలిపారు. కేవలం తెరవెనుక ఉండి సలహాలు ఇస్తానని చెప్పగా, అధికారిక హోదా ఉంటేనే సూచనలకు విలువ ఉంటుందని, పనులు వేగంగా జరుగుతాయని సీఎం చంద్రబాబు నచ్చజెప్పినట్లు వివరించారు. ముఖ్యమంత్రి కోరికను కాదనలేక పదవిని స్వీకరించడానికి అంగీకరించినప్పటికీ, తాను కొన్ని కఠినమైన షరతులు విధించినట్లు మంతెన పేర్కొన్నారు.

"నేను ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా జీతంగా తీసుకోను. ప్రభుత్వ వాహనం సహా ఎలాంటి సౌకర్యాలు వినియోగించుకోను. ఈ నిబంధనలకు అంగీకరిస్తేనే బాధ్యతలు చేపడతాను" అని సీఎంకు తేల్చిచెప్పగా, ఆయన అందుకు సమ్మతించారని మంతెన వెల్లడించారు. గత 35 ఏళ్లుగా తన పుస్తకాలపై వచ్చే ఆదాయంతోనే జీవిస్తున్నానని, తాను నిర్వహిస్తున్న ఆశ్రమం నుంచి కూడా జీతం తీసుకోలేదని ఆయన తెలిపారు. ప్రభుత్వ ధనం ప్రజలదేనని, దానిని స్వీకరించకూడదనేది తన జీవిత నియమమని ఆయన అన్నారు.

## 'మన్ కీ బాత్' లో అనంతపురం గురించి ప్రస్తావించిన ప్రధాని మోదీ

- మొదటి పేజి తరువాయి

దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు.

2026 సంవత్సరంలో తొలిసారిగా జరిగిన 130వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో ప్రధాని మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా చాలా కాలంగా వర్షాభావ పరిస్థితులతో, నీటి కొరతతో అల్లాడుతోందని గుర్తుచేశారు. ఈ క్లిష్ట పరిస్థితులను అధిగమించడానికి స్థానిక ప్రజలు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూడకుండా, స్వయంగా 'చేతను' అనే కార్యక్రమం ద్వారా జలాశయాల పునరుద్ధరణకు నడుం బిగించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఇప్పటివరకు 10కి పైగా చెరువులు, కుంటలను పునరుద్ధరించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా 7 వేలకు పైగా మొక్కలను నాటారని మోదీ వివరించారు. కరవు సీమలో పచ్చదనం నింపేందుకు, భూగర్భ జలాలను పెంచేందుకు వారు చేస్తున్న ఈ సామూహిక కృషి దేశానికే ఆదర్శమని ప్రశంసించారు

## కేంద్ర బడ్జెట్‌పై టీడీపీ వ్యూహం..

త్వరలో జరగనున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ ఎంపీలకు కీలక దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రానికి అత్యధికంగా కేంద్ర నిధులు సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీలకు ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, అభివృద్ధి అంశాలను పార్లమెంట్‌లో బలంగా ప్రస్తావించాలని చంద్రబాబు సూచించారు. ముఖ్యంగా అమరావతి మౌలిక సదుపాయాల అభివృద్ధికి రెండో విడత నిధులు, పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేసేందుకు కేంద్ర సహకారం, విశాఖ రైల్వే జోన్‌కు నిధులు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి, జాతీయ రహదారుల వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఇప్పటికే అమరావతికి రూ.15 వేల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. రెండో విడతలో కూడా ఇదే తరహా సాయం కోరుతున్నాం" అని పేర్కొన్నారు. అలాగే, "పోలవరం ప్రాజెక్టును 2027 కల్లా పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాము. ఆ దిశగా కేంద్రం కూడా సహకరించాలి" అని వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, అధిక నిధులు కేటాయించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎంపీలకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎంపీలందరూ చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సీఎం ఆదేశాలతో, బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసం తమ వాణిని బలంగా వినిపించేందుకు టీడీపీ ఎంపీలు సిద్ధమవుతున్నారు.

## జగన్‌కు ఆ అర్హతే లేదు

- మొదటి పేజి తరువాయి

కాదని, అధికారం కోసమని ఎద్దేవా చేశారు. జగన్ అధికారంలోకి ఉన్న సమయంలో ఇసుక, మైనింగ్, లిక్కర్, భూ కబ్జాలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. అసత్యాలు ప్రచారం చేయడంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అని వ్యాఖ్యానించారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేప పథకాలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్నా.. వైసీపీ అబద్ధాలు చెబుతోందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు చెబుతున్న అసత్యాలను టీడీపీ నేతలు, కార్యకర్తలు తిప్పికొట్టాలని మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు.

## ఎవరికీ తలవంచం

- మొదటి పేజి తరువాయి

కేంద్ర ఎన్నికల సంఘం టీవీకే పార్టీకి 'విజిల్' గుర్తు కేటాయించిన సంగతి తెలిసిందే. దీన్ని ఆయన ఇక్కడ ఆవిష్కరించారు. 'తమిళనాడు ఎన్నికల్లో ఒంటరిగానే విజయం సాధిస్తాం. అందుకు తగ్గ సైన్యం మావద్ద ఉంది. ఇది ఎన్నికల పోరు కాదు.. ప్రజాస్వామ్య యుద్ధం. అన్నాడీఎంకే ప్రత్యక్షంగా.. డీఎంకే పరోక్షంగా భాజపాకి సరెండర్ అయ్యాయి. టీవీకే ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గదు. డీఎంకే ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చింది. ఎవరికీ తలవంచం.. దేనికీ రాజీపడే ప్రసక్తే లేదు. మనమందరం కలిసికట్టుగా ఉంటే విజయం మనదే. రాష్ట్రంలో అవినీతి అంతానికి సమయం ఆసన్నమైంది' అని విజయ్ అన్నారు. దుష్ట శక్తులను, అవినీతిపరులను ఎదుర్కొనే ధైర్యం తమ పార్టీకి మాత్రమే ఉందన్నారు.

# ప్రజల సంక్షేమమే చింతమనేని లక్ష్యం

భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి, 25:
తెలుగుదేశం పార్టీ సంక్షేమం కోసం అకుంఠిత దీక్షతో పని చేస్తూ ప్రజల సంక్షేమమే పరమావధిగా సేవలందిస్తున్న దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ను ఆదివారం భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందించారు. ఘనంగా ఎమ్మెల్యే ప్రభాకర్ నుసత్కరించారు. వినూత్న సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించే ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.స్వపక్షమైనా,విపక్షమైనా తాను చెప్పాలనుకున్న విషయాన్ని ఖచ్చితంగా చెప్పే స్వభావం చింతమనేని ప్రభాకర్ కు ఉండటం విశేష మన్నారు.ప్రజలు కష్టాల్లో ఉంటే వారిని ఆదుకోవడంలో ఎమ్మెల్యే ప్రభాకర్ చూపించే శ్రద్ధ ప్రశంసనీయమని భట్టిప్రోలు టిడిపి నాయకులు పేర్కొన్నారు. దెందులూరు నియోజకవర్గం లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను కలిసిన వారిలో భట్టిప్రోలు మండల పరిషత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ యడ్ల జయశీల రావు, కంభం సుధీర్,సువ్వ బాబురావు,కసుకుర్తి నెహ్రు,కంకణాల రాజేష్,గొట్టిపాటి మహేష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# ఆరోగ్యం కోసం - నడక గుంటూరు కోసం నడక...





## ఎం.ఎల్.సి ఆలపాటి రాజేంద్రప్రసాద్..

బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 25.
17 తో 10ఖ వాక్ గుంటూరు లో ఎన్ ఆర్ ఎస్ 'స్ ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్ విద్యానగర్ నుండి ప్రారంభమై ఇన్నర్ రింగ్ రోడ్ లో ఉన్న ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్ వరకు ఈ కార్యక్రమం జరిగినది .మనిషి మరిచిపోతున్న నడకను మళ్లీ గుర్తు చేయడానికి నడక ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడానికి మాజీ మంత్రి. ఎం.ఎల్.సి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది.గత 16 సంవత్సరాలుగా నడక పోటీలు నిర్వహిస్తున్నారు. దిగ్విజయంగా 17వ సంవత్సరం గుంటూరు నడక పోటీలు ఈరోజు జరిగినవి.రండి చేయి చేయి కలుపుదాం హాయిగా నడుద్దాం ఆనందంగా జీవిద్దాం అను నినాదంతో. ఈ కార్యక్రమం ప్రారంభించారు. భారీ జన సందోహం మధ్య విద్యార్థులు పెద్దలు వృద్ధులు గుంటూరులో ఉన్నటువంటి ప్రజానీకం మొత్తం కలిసి జరిగిన పెద్ద ఎత్తున కార్యక్రమం.
ఈ కార్యక్రమానికి దాదాపుగా 23 కంపనీలు స్పాన్సర్స్ గా నిలిచారు. వీటికి కన్వీనర్ గా డాక్టర్ కోయ సుబ్బారావు కిడ్స్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్, ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఎమ్మెల్సీ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ ఎన్ఆర్ఐ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవహరించారు.
ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా జబర్దస్త్ టీం మరియు కామెడీ యాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈగల్ టీం ఐజి రవికృష్ణ గుంటూరు నగరంలో ఉన్నటువంటి టిడిపి నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 30న ప్రభుత్వ వైద్యశాలలో నూతన భవన ప్రారంభోత్సవం

## కమిషనర్ కె.మయూర్ అశోక్..

బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 25.
సదరు పర్యటన మార్గంలో రోడ్లపై గోతులు ఉండకుండా ప్యాచ్ వర్క్స్, డ్రైన్ల శుభ్రం, ఆక్రమణల తొలగింపులో జిఎంసి అధికారులు సమన్వయంతో 2 రోజుల్లో పూర్తి చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. ఆదివారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి నగరంపాలెం వైపుగా జిజీహెచ్ వరకు విభాగాధిపతులతో కలిసి పర్యటించి, తీసుకోవాల్సిన చర్యలపై తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన జరిగే పెరేడ్ గ్రౌండ్ నుండి జిజీహెచ్ వరకు పారిశుధ్యం, ఆక్రమణల తొలగింపు, ప్యాచ్ వర్క్ లు చేపట్టడానికి, పర్యవేక్షణకు విభాగాధిపతులు, డిప్యూటీ కమిషనర్లకు ఉత్తర్వులు జారీ చేయాలని అదనపు కమిషనర్ ని ఆదేశించారు. ప్రదానంగా డ్రైన్లు శుభ్రం చేయాలని, సెంట్రల్ మీడియన్స్, ఐలాండ్స్ శుభ్రంగా ఉంచాలన్నారు. చాలా ప్రాంతాల్లో నిర్మాణ వ్యర్థాలను గమనించామని, వాటిని తొలగించాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు.పర్యటనలో సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఈఈ సుందర్రామిరెడ్డి, వేణు గోపాల్, ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు పాల్గొన్నారు.

# కొత్తమాజేరులో ఆ'పూర్వ' విద్యార్థుల కలయిక

## -సందడిగా... వరదాగా సాగిన సమ్మేళనం

చల్లపల్లి పెన్ పవర్ జనవరి 25
50ఏళ్ళ కాలంలో ఈ ప్రాంతంలో నివశించి ఇతర ప్రాంతాలకు వెళ్ళి స్థిరపడినవారు, ఇక్కడ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు నకుటుంబ సమేతంగా ఒక్కచోట కలుసుకుని పండడి చేశారు. మండల పరిధిలోని కొత్తమాజేరులో గ్రామ పూర్వ నివాసిత, పూర్వ విద్యార్థుల ఆత్మీయ నమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఒకరికొకకు ఆప్యాయంగా వలకరించుకుంటూ మైమరిచిపోయారు. వారి వారి కుటుంబ సభ్యులను పరిచయం చేసుకుంటూ ఉమ్మడి కుటుంబంలా కలిసిపోయారు. నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని వయస్సును, పెద్దరికాన్ని మరిచి చిన్నపిల్లల్లా కేరింతలు కొట్టారు. వారి హోదాలను పక్కనబెట్టి ఆరేయ్.... ఒరేయ్.. అని పిలుచుకుంటూ స్నేహ మాధుర్యాన్ని ఆస్వాదించారు. చుట్టుపక్కల ప్రాంతాల ముంచే కాకుండా విజయవాడ, హైదరాబాద్, బెంగుళూరు. అమెరికా వంటి దూర దూరప్రాంతాల నుంచి 500మందికి పైగా హాజరైనట్లు సమ్మేళన నిర్వాహకులు కొత్త మాజేరు పూర్వ నివాసి, 1979-80 పూర్వ విద్యార్థి తలశిల చంద్రశేఖర్ అన్నారు. ఏడేళ్ళ నుంచి కృషిచేస్తే ఈనాటికి ఇలా కలుసుకున్నామని సంతోషం వ్యక్తం చేశారు. 2018లో కొత్తమాజేరు వాట్సప్ గ్రూపు ప్రారంభించామని, అప్పటి నుంచి సభ్యులను పెంచుకుంటూ వచ్చామని రెండేళ్ళ నుంచి గట్టిగా ప్రయత్నిస్తే ఈరోజు ఇలా అందరూ ఒక్కచోట కలుసుకున్నామని వివరించారు. ఒక్కచోట అందరం ఇలా కలసుకోవటం చాలా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తంచేశారు. చిన్నప్పుడు ఊర్లో కలిపి ఉన్నవారు, కలిసి చదువుకున్నవారు అందరూ ఒకేసారి ఇక్కడకు రావటంతో కొత్తమాజేరులో పండగ వాతావరణంగా కనిపిస్తోంది కార్యక్రమ పర్యవేక్షకులు గ్రామానికి చెందిన అగ్గిరాముడు ఆనందం వ్యక్తంచేశారు




# ఆలయంలో అన్నదానం ప్రారంభించండి!

## -హైకోర్టు న్యాయమూర్తి హరిహరనాథ శర్మసూచన:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 25:
విశేష పేరు ప్రఖ్యాతలు కలిగిన శ్రీ భగలాముఖి అమ్మవారి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తే భక్తులకు చాలా సౌకర్యంగా ఉంటుందని ఈ పథకం ద్వారా దూర ప్రాంత భక్తులకు ఎంతో ఉపయోగపడుతుందని దేవాలయ ఆర్థిక పరిస్థితినిబట్టి అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తే బాగుంటుందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గౌరవన్యాయమూర్తి అవధానం హరిహరనాథ శర్మ విఐపి విజిటర్స్ డైరీలో సూచించారు ఆలయంలో జరుగుతున్న శ్యామల నవరాత్ర కార్యక్రమాలలో కుటుంబ సమేతంగాపాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.నవరాత్రముల పురస్కరించుకొని హైకోర్టు రెవెన్యూ జిపి శ్రీమతి సుష్మా కుటుంబ సమేతంగా



విచ్చేసిఅమ్మవారికి ప్రత్యేక కార్యక్రమాలు జరిపించారు. ఈ కార్యక్రమాలలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ కలకోట చక్రధర్ రెడ్డి ఎమ్మార్వో ధూళి పూడి వెంకటేశ్వరరావు చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ పాల్గొన్నారనీ దేవస్థానం ఈవో జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియపరిచారు.

# ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం.. తహశీల్దార్ శ్రీదేవి

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 25:
కర్లపాలెం మండలంలోని వైష్ణవి జూనియర్ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కర్లపాలెం తహశీల్దార్ కె.శ్రీదేవి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని ప్రతి పౌరుడికి తమ నాయకులను ఎన్నుకొని దేశ భవిష్యత్తును నిర్ణయించే అధికారం ఇస్తుందని అన్నారు. ఓటు హక్కు ఒక నిరంతరమైన ప్రక్రియఅని ఆమెచెప్పారు. ఇది సామాజిక మార్పుకు, బాధ్యతాయుతమైన పరిపాలనకు బాటలు వేస్తుందని తెలిపారు. ఓటు వేయడం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు మాత్రమే కాకుండా రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని విద్యార్థులకు వివరించారు. యువత ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకొని ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల విద్యార్థులతో నిర్వహించిన అవగాహన ర్యాలీ ద్వారా ప్రజల్లో ఓటు హక్కుపై చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి అక్స్‌ఫోర్డ్ అకాడమీ ప్రిన్సిపాల్ యు.నరేంద్రబాబు, కళాశాల సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ట్రెండ్ సెట్టర్..ఎమ్మెల్యే "సాంబన్న"



## ప్రేమే.. సే వే ఏలూరి బ్రాండ్-ఎదురులేని తిరుగులేని జననేత

-పర్చూరు ప్రగతి బాటసారి "సాంబన్న" -రైతన్నలకు ఆప్తుడు..నిరంతర సేవా సంపన్నుడు

-ప్రభుత్వాన్ని ఒప్పించి బర్లీరైతులు ఆనందం నింపి -ఎదల ఆరోగ్యానికి భరోసా సాంబన్న

- సేవలతో ప్రతి గుండెలో చెరగని ముద్ర -అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా అడుగులు

-యువతకు ఆదర్శం... వెన్నుతట్టి ప్రోత్సాహం -హ్యాట్రిక్ విజేతగా విజేతగా సరికొత్త చరిత్ర

-రాజకీయాల్లో యువతకు రోల్ మోడల్ -అభివృద్ధికి చిరునామా గా ఏలూరి

- గ్రామ గ్రా మాన జన్మదినోత్సవ వేడుకలకు సిద్ధం-జన్మదినోత్సవం సందర్భంగా అభివృద్ధిపై ప్రత్యేక కథనం

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 25:
రాజకీయాల్లో ఆయనో ట్రెండ్ సెట్టర్, పర్చూరు రాజకీయ దిశను మలుపుతిప్పిన యోధుడు... సేవా ... ప్రేమ...శాంతి...అభివృద్ధి, సంక్షేమం అనే ఆయుధాలను ప్రేమగా మలిచి ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న ప్రజానాయకుడు. ఆయనంటే ఓ నమ్మకం ఓ ధైర్యం ఓ విశ్వాసంతో ప్రజలంతా ఆప్యాయంగా సాంబన్న అనే పిలుచుకునేలా జన హృదయాలను తాకిన మేరు నగదీరుడు... సరికొత్త అందాలు పంథాలో సంక్షేమాన్ని ప్రజలకు చేరువేస్తూ తెలుగు రాజకీయాల్లో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గా నిలిచే పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం....

నియోజకవర్గం యువతకు ఆదర్శం, రైతులకు రక్షణదాత, పేదలకు ఆరోగ్య భరోసాఇలాంటి అనేక రకాల సేవలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, తన జన్మదినోత్సవ వేడుకలను అభివృద్ధి విజయాలతో గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. పర్చూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఆయన సేవా పరిమితులు అంతులేనిలా ఉన్నాయి.

**పేదలకు ఆరోగ్య సంజీవని సీఎం సహాయ నిధి**

పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) వ్యవస్థ ద్వారా చికిత్స పొందిన పేదలకు ఆర్థిక సహాయం అందించబడుతోంది. గతంలో వైద్య ఖర్చుల కోసం పేదలకు సహాయం అందక ఇబ్బందులు ఎదురవుతుంటే, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దృష్టిలో పెట్టుకుని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చేసారు.

పర్చూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 1490 మందికి రూ.12.52 కోట్ల ఆర్థిక సహాయం అందించబడింది. అత్యవసర పరిస్థితుల్లో ఎల్ వో సి ద్వారా ఆసుపత్రులకు ముందస్తుగా చెక్కులు అందించడం ద్వారా ప్రాణాలను రక్షించడం సాధ్యమవుతోంది.

**గ్రామాలకు కొత్త రూపం సీసీ రోడ్లు, డ్రైనేజీలు**

గత ప్రభుత్వంలో గ్రామాల్లో మట్టి కూడా వేయని పరిస్థితి ఏర్పడినప్పటికీ, కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో 111 కిలోమీటర్ల సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీలతో 591 పనులు పూర్తి చేసింది. దీనికి రూ.72.25 కోట్ల వ్యయం జరిగింది.

ఆర్ & బీ రహదారుల మరమ్మత్తులు

వైసీపీ పాలనలో నాశనం అయిన ఆర్ & బీ రోడ్లకు మోక్షం లభించిందంటూ, రూ.29.25 కోట్లతో 40 చోట్ల కొత్త రహదారులు నిర్మించబడ్డాయి.

**తారు రోడ్ల అభివృద్ధి PIU**

నియోజకవర్గంలోని 48 చోట్ల దెబ్బతిన్న తారు రోడ్ల అభివృద్ధి కోసం రూ.36.92 కోట్లతో పనులు చేపట్టబడ్డాయి. పెద్దగంజాం నుంచి కొత్త గొల్లపాలెం వరకు పూర్తిగా దెబ్బతిన్న రహదారి కొత్త రూపంలో నూతన నిర్మాణానికి రూ.3.15 కోట్లను మంజూరు చేశారు.

**జల్ జీవన్ మిషన్ ప్రతి ఇంటికి తాగునీరు**

నిరంతర తాగునీటి సమస్యను పరిష్కరించడానికి రూపాయల 41.56 కోట్లు వ్యయంతో 171 చోట్ల ఇంటింటికీ కుళాయిల ద్వారా సరఫరా, పాత పైపుల మార్పిడి, ఫిల్టర్ బెడ్స్ ఆధునీకరణ తదితర పనులు పూర్తి అయ్యాయి.

**రైతుల కోసం ప్రత్యేక చర్యలు..**

కొమ్మమూరు, నాగార్జునసాగర్ కాలువలు: 69 పనులు, రూ.3.12 కోట్లు.

వరద కాలువల ఆధునీకరణ: 78 చోట్ల, రూ.1.42 కోట్లు.

నల్లబర్లీ పొగాకు కొనుగోలు: మార్క్‌ఫెడ్ ద్వారా రూ.149 కోట్ల చెల్లింపులు రైతుల ఖాతాలకు.

పశు సంపద రక్షణ: 481 గోకుల షెడ్స్, రూ.7.22 కోట్లు.

మినీ ట్రాక్టర్లు, కలుపు యంత్రాలు, డ్రోన్లు: ఆధునిక వ్యవసాయం కోసం.

ఫామ్ ఆయిల్ పంట: 250 హెక్టార్లకు అనుమతులు, ప్రతి హెక్టార్‌కు రూ.20,000 విలువైన మొక్కలు, నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ.5,250 మైన్టెనెన్స్ సాయం.

మహిళల అభ్యున్నతి, యువత, విద్య

6890 మహిళా గ్రూపులకు రూ.514 కోట్ల రుణాలు.

పాఠశాలలు, హాస్టల్‌లు, అంగన్వాడీ కేంద్రాలు, విలేజ్ హెల్త్ సెంటర్లు:

మొత్తం రూ.31.53 కోట్ల అభివృద్ధి.

విద్యార్థులకు సైకిళ్లు, యువతకు జిమ్, ఇండోర్ & అవుట్‌డోర్ జిమ్‌లు.

సీఎం సహాయ నిధి & మార్టూరు లో అన్న క్యాంటీన్ ఏర్పాటు.

సమగ్ర అభివృద్ధి నీటి పునరుద్ధరణ, విద్యుత్, దేవాలయాలు

గుంటూరు ఛానల్ పొడిగింపు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల పునరుద్ధరణకు రూ.104.58 కోట్లు.

గ్రామాల్లో 24 ఎలక్ట్రికల్ పనులు, రూ.3.75 కోట్లు.

17 ప్రధాన దేవాలయాల అభివృద్ధికి రూ.13.5 కోట్లు.

నిరంతర సేవ క్యాంప్ కార్యాలయం...

ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటుంది. ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక పర్యవేక్షణలో పలు విభాగాలు ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నాయి.ఎమ్మెల్యే ఏలూరి సొంత నిధులు రూ.50 లక్షలతో క్యాంపు కార్యాలయంలో జిమ్ ఏర్పాటు చేశారు. యువత ఆరోగ్యం, శారీరక దారుణ్యానికి తనవంతుగా కృషి చేశారు. ప్రత్యేక ట్రైనర్ తో జిమ్ శిక్షణ అందిస్తున్నారు. ప్రతినిత్యం క్యాంపు కార్యాలయానికి వచ్చే ప్రజలకు భోజన క్యాంటీన్ ఏర్పాటు చేశారు. క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి అన్ని విభాగాలలో శరవేగంగా పనులు జరిగేలా నిత్యం పర్యవేక్షిస్తున్నారు

# సోషల్ మీడియా ప్రభావంతో నాటక రంగం ప్రాభవం కోల్పోవడం బాధాకరం : ప్రత్తిపాటి

**నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం సంయుక్త సారథ్యంలో జరిగే భారత్ రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవం గోడపత్రికలు, కరపత్రాలు ఆవిష్కరించిన మాజీమంత్రి.**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 25 :
చిలకలూరిపేట : కళల్ని ప్రోత్సహించాలన్న కళాకారులు, కళాభిమానుల ఆశయం అభినందనీయమని, ప్రజల సమస్యలే ఇతివృత్తాలుగా, వారి మనసు దోచేలా నాటకాలు ప్రదర్శించడంలో మంచి పేరు ప్రఖ్యాతులు పొందిన సమాజాల్లో తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం ఒకటని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఢిల్లీ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6 నుంచి 10 వరకు 5 రోజుల పాటు గుంటూరులోని వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే భారత్ రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవం కరపత్రాలు, గోడ



పత్రికలను మాజీమంత్రి ప్రత్తిపాటి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒకప్పుడు నాటకాలతో ప్రజల్ని జాగృతం చేసిన కళా సమాజాలు నానాటికీ ప్రాభవం కోల్పోవడం భాధాకరమైన అంశమన్నారు. సోషల్ మీడియా ప్రభావంతో నాటికలు, నాటకాలు, క్రమక్రమంగా సినిమాలకు కూడా ఆదరణ తగ్గుతోందన్నారు. ఈ ధోరణి నేటితరానికి, సమాజానికి ఎంతమాత్రం మంచిదికాదని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. తెలుగుప్రజలు గర్వపడేలా నాటకాల నిర్వహణలో తనవంతు పాత్ర పోషిస్తున్న వారిలో యడ్లపాడు తెలుగు నాటక సంఘం అధ్యక్షులు ముత్తవరపు సురేశ్ బాబు ఒకరని ప్రత్తిపాటి చెప్పారు. భారత్ రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా గుంటూరులో బాలోత్సవాలు, నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్టు.... వాటికి ప్రత్యేక అతిథిగా ప్రత్తిపాటిని ఆహ్వానించినట్టు తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం అధ్యక్షులు ముత్తవరపు సురేశ్ బాబు తెలిపరు.

# హోరాహోరీగా రాష్ట్రస్థాయి మట్టి కుస్తీ పోటీలు

## -పోటీలను ప్రారంభించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 25 :
చిలకలూరిపేట : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో రాష్ట్రస్థాయి మట్టి కుస్తీ పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. శ్రీ వీరాంజనేయ మల్ల యుద్ధ వ్యాయామశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను మార్కెట్ యార్డ్ చైర్మన్ కరిముల్లా ప్రారంభించారు. రెండు రోజుల పాటు సాగే ఈ క్రీడా సంబరంలో రాష్ట్రంలోని 15 జిల్లాల నుండి సుమారు 230 మంది పహిల్వాన్లు పాల్గొని తమ ప్రతాపాన్ని ప్రదర్శిస్తున్నారు.కార్యక్రమం ప్రారంభంలో నిర్వాహకులు అందరి సమక్షంలో పారదర్శకంగా లక్కీ డ్రా నిర్వహించారు. పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరికీ కన్సిలేషన్ బహుమతులను అందజేశారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు 'ఆంధ్ర కేసరి' టైటిల్‌తో పాటు నగదు బహుమతులను ప్రదానం చేయనున్నారు. అలాగే, పురుషుల విభాగంలో అత్యధిక పాయింట్లు సాధించి ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పహిల్వాన్‌కు 'జ్యోతిరావు పూలే స్మారక షీల్డ్' ను. అందజేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మట్టి కుస్తీ వంటి సంప్రదాయ క్రీడలను ఆదరించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు





# టీడీపీ ఎమ్మెల్సీ రామారావు పుట్టినరోజు వేడుకలు...

బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 25.
పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళ మాధవి కార్యాలయం లో నిర్వహించిము ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు జాతీయ నేషనల్ ధోబి జాతీయ అధ్యక్షులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు గుంటూరు జిల్లా కార్యనిర్క కార్యదర్శి పరచూరి సంజీవరావు లాయర్ నాగేశ్వరావు రాష్ట్ర బిజెపి నాయకులు బాజీ నంద జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ రామారావు పుట్టినరోజు వేడుకలు జరిగాయి, ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ రజక జాతి గర్వించదగ్గ నాయకుడు, ప్రజా సేవకు అంకితమైన ధీశాలికి జన్మదిన శుభాకాంక్షలురజక జాతి ముద్దుబిడ్డ, మాజీ శాసనమండలి సభ్యులు (ఏమ్మెల్సీ), మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దువ్వారపురామారావు.కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అణిచివేతకు గురవుతున్న రజక సామాజిక వర్గ సమస్యలను శాసనమండలి వేదికగా మరియు పార్టీ పరంగా బలంగా వినిపించిన పోరాట యోధుడు. రజక వృత్తిదారుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి, వారికి రావలసిన ప్రభుత్వ ఫలాలు అందేలా నిరంతరం శ్రమిస్తున్న మన నాయకుడు ఎమ్మెల్సీ రామారావు రాజకీయాల్లో రజక జాతికి సరైన గుర్తింపు మరియు ప్రాతినిధ్యం దక్కేలా తనదైన శైలిలో పోరాడుతూ, వేలాది మంది యువతకు స్ఫూర్తిగా నిలిచారు.మీరు చేస్తున్న ఈ నిరంతర ప్రజా సేవ, సామాజిక చైతన్యం మాలాంటి వారికి ఎంతోమందికి మార్గదర్శకం. భగవంతుడు మీకు సంపూర్ణ ఆయురారోగ్యాలను, అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని, భవిష్యత్తులో మీరు రాజ్యసభ సభ్యులుగా మిమ్మల్ని చూడాలని ఉంది మీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనసారా కోరుకుంటున్నాము జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర అంగనవాడి డ్వాక్రా మహిళా అధ్యక్షురాలు వేంపాటి విజయలక్ష్మి రాష్ట్ర కార్యదర్శి తుమ్మేటి మురళి రాష్ట్ర కార్యదర్శి ఎనకొల్లు భరత్ 45వ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ 44వ డివిజన్ ప్రెసిడెంట్ భద్రయ్య మట్లపూడి పూర్ణ లాయర్ నరేంద్రబాబు పలువురు నాయకులు పాల్గొన్నారు



## సాంకేతిక సహకారం అందించిన మన్సూర్‌ను ఘనంగా సత్కరించిన ప్రత్తిపాటి

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 25 :
చిలకలూరిపేట: నియోజకవర్గంలో గత ఆరు రోజులుగా అంగరంగ వైభవంగా జరిగిన జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ఘనంగా ముగిశాయి. మాజీ మంత్రి, ప్రస్తుత శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సారథ్యంలో నిర్వహించిన ఈ పోటీలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

**ఎన్టీఆర్ వర్ధంతి నుంచి లోకేష్ పుట్టినరోజు వరకు**

దివంగత నేత నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ప్రారంభమైన ఈ జాతర, నారా లోకేష్ జన్మదినోత్సవం నాటికి ముగిసింది. ముగింపు వేడుకల్లో భాగంగా విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. నియోజకవర్గ స్థాయిలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఈ పోటీలు చర్చనీయాంశంగా మారాయి.

**సాంకేతిక సహకారం అందించిన మన్సూర్ కు సత్కారం**

ఈ పోటీలను ప్రజల చెంతకు చేర్చడంలో కీలక పాత్ర పోషించిన వీడియోలు, ఫోటోలు,సిటీ కేబుల్ లైవ్, యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం.పై మాధ్యమాల ద్వారా పోటీలను అద్భుతంగా కవర్ చేసిన మన్సూర్ సేవలను గుర్తించిన ప్రత్తిపాటి పుల్లారావు మరియు ఇంచార్జ్ డీఎస్పీ వి. హనుమంతరావు, ఆయనకు జ్ఞాపికను (మెమోంటోను) అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.ప్రత్తిపాటి ఫౌండేషన్ సభ్యులు, ఎడ్ల బల ప్రదర్శన నిర్వాహకుల చేతుల మీదుగా మన్సూర్ కి జ్ఞాపికలను అందజేశారు

## మద్యం మత్తులో స్నేహితుడి హత్య

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 25 :



చిలకలూరిపేట : పట్టణంలోని రాగన్నపాలెం ప్రాంతంలో ఆదివారం మద్యం మత్తులో తలెత్తిన వివాదం ఒకరి ప్రాణాన్ని బలితీసుకుంది. స్నేహితుడి చేతిలోనే మరో స్నేహితుడు హతమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది.పట్టణంలోని రాగన్నపాలెం జమ్మి చెట్టు సమీపంలో బోయిడి ప్రతాప్, నాగరాజు అనే ఇద్దరు వ్యక్తులు స్నేహితులు. వీరిద్దరూ ఉదయం నుంచి కలిసి మద్యం సేవించారు. అయితే, మద్యం మత్తులో ఉన్న సమయంలో ఇద్దరి మధ్య అకస్మాత్తుగా ఘర్షణ చోటుచేసుకుంది.ఈ గొడవ తీవ్రరూపం దాల్చడంతో నాగరాజు ఆగ్రహంతో ఊగిపోయి, తన కత్తితో ప్రతాప్ గుండె కింద, పొట్ట భాగంలో బలంగా పొడిచాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో ప్రతాప్ కుప్పకూలి మృతి చెందాడు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సూర్య భగవానుడు ఆదిత్యుడుఆరోగ్య ప్రదాత యని

భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి, 25:
సూర్య భగవానుడు ఆదిత్యుడుఆరోగ్య ప్రదాత యని జిల్లా ధర్మ ప్రచారక్ జె హేమశంకరరావు అన్నారు.పవిత్ర రథసప్తమిని పురస్కరించుకుని తిరుమల..తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రథసప్తమి వేడుకలు మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూలు నందు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శంకరావు మాట్లాడుతూ ఆదివారం సప్తమి,రథసప్తమి రావడం విశేషమైన రోజు అన్నారు.ఈరోజు సూర్యుని దర్శించి పూజించటం వలన ఆరోగ్యం లభిస్తుందని,



సూర్యుడు సప్తరథాలపై వచ్చి మానవులందరికీ చీకటిని తొలగించి ఆరోగ్యాన్ని,ఆయుష్షు ను,ఐశ్వర్యాన్ని అందజేస్తున్నారని తెలియజేశారు. విద్యార్థినీ,విద్యార్థులచే సూర్య నమస్కారాలు, ఆసనాలు వేయించి వాటి యొక్క విశేషాలను వివరించారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ కరస్పాండెంట్ యం పి వెంకట్రావు,జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ, మండల కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు,యోగా మాస్టర్ తూము శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా ఉత్తమ ఏఈగా కారంపూడి ఎన్ ఎస్ పి ఏఈ యరపతినేని. రామయ్య

### సోమవారం జిల్లా కలెక్టర్, ఎన్ ఎస్ పి అధికారుల చేతుల మీదగా అవార్డు అందుకోనున్న ఎన్ ఎస్ పి ఏఈ యరపతినేని. రామయ్య



పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల జనవరి 25:--పల్నాడు జిల్లా ఉత్తమ ఏఈ గా కారంపూడి ఎన్ ఎస్ పి ఏఈ యరపతినేని. రామయ్య ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో జరుగు 77వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అధికారుల చేతుల మీదగా ఆయన ఈ అవార్డును అందుకోనున్నారు. పల్నాటి ఉత్సవాల సమయంలో మేజర్ కెనాల్ కాలువ కట్ట గండి పడడంతో ఏఈ రామయ్య గండి పూడ్చి ఎటువంటి నష్టం కలగకుండా చేసినందుకు గాను ప్రభుత్వం ఈ అవార్డు రామయ్యకు అందించనుంది. రామయ్య అవార్డుకు ఎంపిక అవ్వడం పట్ల మండలంలోని పలువురు శాఖల అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు అయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## "ఓటర్ల జాబితా సవరణలో అత్యుత్తమ ప్రతిభ: - జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ"





మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 25:. ఆదివారం ఉదయం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతులమీదుగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉత్తమ జిల్లా కలెక్టర్ అవార్డును స్వీకరించారు. 2002 ఓటర్ల జాబితా ను 2025 ఓటర్ల జాబితాతో అనుసంధానం చేసే ప్రత్యేక సవరణ కార్యక్రమం లో అత్యధికంగా మ్యాపింగ్ చేసినందుకు ఉత్తమ జిల్లా కలెక్టర్గా డీకే బాలాజీకి అవార్డు దక్కింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం సమిష్టి కృషితో ఇది సాధ్యమైందని, ఇందుకు కృషిచేసిన అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నానన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్, పూర్వపు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వి ఆర్ కె పురం సర్పంచ్ రమ్య ఆదేశాల మేరకు ప్రతి విద్యుత్ స్తంభానికి వీధి దీపాలు

వాజేడు పెన్ పవర్ ప్రతినిధి
ములుగు జిల్లా వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ స్తంభాలకు వీధిలైట్లు లేవని గ్రామపంచాయతీ ప్రజలు సర్పంచ్ రమ్య గారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన సర్పంచ్ గారు వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలో ఏ ఒక్క విద్యుత్ స్తంభానికి కూడా విద్యుత్ దీపాలు లేకుండా ఉండకూడదు అనే ఉద్దేశంతో సంబంధిత పంచాయతీ సెక్రటరీ రాజేంద్ర కి తెలియజేసి ప్రతి ఒక స్తంభానికి విద్యుత్ లైట్ వెలిగేటట్లు చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలోవి ఆర్ కె పురం సర్పంచ్ రమ్య,వార్డు మెంబర్ గార మంగవేణి, పంచాయతీ సిబ్బంది బ్రహ్మం, వెంకటేష్, సతీష్,తదితరులు పాల్గొన్నారు.





## పల్నాడు జిల్లా ఉత్తమ ఎంపీడిఓగా కారంపూడి ఎంపీడిఓ గంట. శ్రీనివాసరెడ్డి

### సోమవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదగా అవార్డు అందుకోనున్న ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి


పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల జనవరి 25:----పల్నాడు జిల్లా ఉత్తమ ఎంపీడిఓ అవార్డు కారంపూడి ఎంపీడిఓ గంట. శ్రీనివాసరెడ్డి కి దక్కింది 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో జరుగు గణతంత్ర వేడుకల్లో పాల్గొని జిల్లా అధికారుల చేతుల మీదగా అవార్డు అందుకోనున్నారు. మండల అభివృద్ధి విషయంలో సత్ఫలితాలు అందించినందుకు గాను ప్రభుత్వం ఈ అవార్డును అందించనుంది. గంట. శ్రీనివాసరెడ్డి జిల్లా ఉత్తమ అవార్డుకు ఎంపీక అవ్వడం పట్ల మండల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మండలంలోని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి
జనవరి 25 : నరసరావుపేట మండలం ఇస్సపాలెంలో ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీ కృష్ణ దేవరాయలు పాల్గొన్నారు.అనంతరం చైర్మన్‌గా బండ్లమూడి చంద్రశేఖర్‌తో పాటు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని, కరుణాకటాక్షాలతో జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ప్రార్థించారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద్ బాబు, జనసేన నరసరావుపేట ఇంచార్జ్ సయ్యద్ జిలాని, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు






## ఒకే కంపెనీ లో 25 సం పనిచేసిన వారికి సన్మానము.....

పెన్ పవర్, గుంటూరు, జనవరి, 25.
స్నేహ పరిమళం రజతోత్సవ వేడుకలు ఈరోజు స్థానిక అమరావతి రోడ్డు లోని హిందూ కాలేజీ ఫార్మసీ కళాశాల నందు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి 150 మంది రిజిస్టర్ చేసుకొనగా 140 మంది సభ్యులు పాల్గొన్నారు అదనంగా ఒక 20 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కొన్ని నియమాలు ఏర్పాటు చేసుకున్నారు 60 సంవత్సరాలు నిండిన వాళ్ళు గుంటూరులో కనీసం కొద్ది సంవత్సరాలు మెడికల్ రిప్రజెంటేటివ్ గా మరియు మేనేజర్ గా పని చేసిన వారు అయి ఉండాలి. వేరువేరు ప్రదేశాలకు ట్రాన్సఫర్ అయ్యి స్థిరపడి ప్రొఫెషన్ను వదిలి సమాజంలో మంచి పదవుల్లో స్థిరపడ్డవాళ్ళు ఈరోజు 30 సంవత్సరాల తర్వాత కలిసి వారి అనుభవాలను పంచుకున్నారు. బ్యాచిలర్స్ గా జీవనాన్ని ప్రారంభించి స్నేహితుడిగా మారి ఇప్పుడు తాతలుగా కలుసుకున్న సరదా అనుభవం నేడు జరిగింది. ఈ కార్యక్రమానికి 95 కంపెనీల డెలిగేట్స్ పాల్గొన్నారు. 45 కంపెనీల నుంచి ముగ్గురు ఆపై సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాంబే ,చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ ,విదేశాల నుంచి వచ్చినటువంటి వాళ్లలో లండన్ నుంచి అమెరికా నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొనటానికి గత రెండు రోజుల క్రితం వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అపూర్వ సమ్మేళనాన్ని నిర్వహించడంలో డాక్టర్ కాకాని పృథ్వీరాజ్ కన్వీనర్ గా, డాక్టర్ ఎస్ వి రమణ కో కన్వీనర్ గా, ఆర్గనైజింగ్ టీం లో ఉన్న లక్ష్మీపతి, సింగంలక్ష్మీ నారాయణ, వేదాంతం వినోద్ కిషన్ ,జీవి సూర్యనారాయణ, కొండా రవిశంకర్, పింగళి రాజేశ్వరరావు, బుచ్చిబాబు,సలీమ్,రమేష్ తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించారు. ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా పరిచయం చేసుకొని వారికి సర్ పార్టిసిపేషన్ సర్టిఫికేట్ మరియు ఒక కిట్ బహుమతిగా ఇచ్చారు. కొంతమంది మధ్య మధ్యలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. భోజనం తర్వాత కార్యక్రమంలో 75 సంవత్సరాలు నిండిన పదము గుడికి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో అత్యధిక వయస్సు ఉన్నవారు 85 సంవత్సరాలు పడాల పాల్గొన్నారు, తరువాత 84 సంవత్సరాలు పూర్తి చేసిన జి ఎన్ ప్రసాద్ కంపెనీలో పని చేశారు వారు తర్వాత జనార్ధన్ రావు ఎంఎస్డి కంపెనీలో పనిచేసే వారు వారికి 83 సంవత్సరాలు వారిని కూడా సన్మానం చేశారు. ఈ వృత్తి లోనే ఉంటూ ఉన్నత చదువులు అభ్యసించిన డాక్టరేట్ పూర్తి చేసినటువంటి వారికి ఐదుగురికి సన్మానం చేశారు సన్మాన గ్రహీతలలో డాక్టర్ కాకాని పృథ్వీరాజు డాక్టర్ ఎస్వి రమణ డాక్టర్ పివి రావు డాక్టర్ ఎస్వి రావు తదితరులు ఉన్నారు. ఒకే కంపెనీలో 25 సంవత్సరాలు పనిచేసిన 25 మంది సభ్యులను ఎంపిక చేసి వారికి జ్ఞాపికలు అందజేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా పాత స్మృతులను నెత్తికి తెచ్చుకుంటూ ఆనందంగా రోజంతా గడిపారు.





# "వడ్డి"ని కలిసిన కార్యకర్తలు

తాడేపల్లిగూడెం, పెన్ పవర్, పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: మండలంలోని జగ్గన్నపేట, మోదుగుంట, ఉప్పరగూడెం గ్రామానికి చెందిన వైశ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జి వడ్డీ ప్రోగ్రాం నాయుడిని శనివారం ఆయన గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘురాం నాయుడు ఈ నెలలో నిర్వహించే నియోజకవర్గం సంబంధించిన అంశాలపై వారితో చర్చించారు. కార్యక్రమంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, తాడేపల్లిగూడెం ఎంపీపీ పోనుకుమాటి శేషులత పాల్గొన్నారు.

# సింహగిరి పై రథసప్తమి వేడుకలు



పెన్ పవర్, సింహాచలం:: ప్రత్యక్షదైవం సూర్యనారాయణ స్వామి వారు ఈ రోజు నుంచి తన దిశను ఉత్తర దిశకు మార్చుకుని ప్రయాణిస్తూ లోకానికి వెలుగు ప్రసాదిస్తాడు,కనుక ఈ సప్తమి రోజు న రథసప్తమి గా భావించి సూర్యదేవుని కి పూజలు చేస్తారు,ఈ రథసప్తమి ని పురస్కరించుకుని సింహాచలంలో అప్పన్న సన్నిధిలో గల రాతి రథం పై ఆలయ వైధికులు సూర్యనారాయణ స్వామి ని ఆసీనులు గావించి ప్రత్యేక పూజలు చేశారు,ఈ పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి సేవించి తరించారు,అలాగే సింహాచలం గోశాలలో ఉన్న సూర్యనారాయణ స్వామి వారికి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా సింహాచలం దేవస్థానం అధికారులు స్వామి దర్శనం కొరకు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు,అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# జహీరాబాద్ ప్రాంతానికి చెందిన వాసికి నంది అవార్డు



జహీరాబాద్ పెన్ పవర్,
జహీరాబాద్ ప్రాంతానికి చెందిన ప్రముఖ సినిమాటోగ్రాఫర్‌కు ప్రతిష్టాత్మక బంగారు నంది అవార్డు లభించడం విశేషం.రుద్ర బెస్ట్ హెల్పింగ్ ఫౌండేషన్ మరియు రుద్ర టీవీ ఆధ్వర్యంలో, సంస్థ అధినేత పి. రుద్ర శ్రీనివాస్ రావు వివిధ కళారంగాల్లో ప్రతిభ కనబరిచిన కళాకారులను గుర్తించి, వారి కళాసాధనకు ప్రోత్సాహంగా బంగారు నంది అవార్డులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ప్రాంతం, కోహిర్ మండలం, గురుజువాడ గ్రామానికి చెందిన ప్రముఖ సినిమాటోగ్రాఫర్ జి. చంద్రశేఖర్ సినిమాటోగ్రఫీ విభాగంలో ఉత్తమ సినిమాటోగ్రాఫర్ అవార్డును అందుకున్నారు. సినిమాటోగ్రఫీ రంగంలో ఆయన చూపిన అసాధారణ ప్రతిభ, దృశ్యాల రూపకల్పనలో కనబరిచిన సృజనాత్మకతకు ఈ అవార్డు రూపంలో గుర్తింపు లభించింది.స్థానిక ప్రతిభావంతులను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు, కళాకారుల్లో దాగి ఉన్న కలలను గుర్తుచేస్తూ, వారు మరింత ఎదగడానికి ప్రేరణగా నిలుస్తున్నాయి. ఈ అవార్డు జహీరాబాద్ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది.

# ప్రథమ వర్ధంతి సభ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు బాపు మల్ శెట్టి



నారాయణ ఖేడ్) పెన్ పవర్,
నారాయణఖేడ్ డివిజన్-నాగాల్ గిద్ద మండలం ఎస్గి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది కీర్తిశేషులు బాల్కీ కిషన్ రావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం దార్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపు మల్ శెట్టి పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు ఈ సందర్భంగా బాపు మల్ శెట్టి మాట్లాడుతూ కీర్తిశేషులు బాల్కీ కిషన్ రావు న్యాయవాదిగా రాజకీయంగా సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అవినీష్ రావ్. ప్రముఖ న్యాయవాది అనంతరావు కులకర్ణి. అంబేద్కర్ ఫూలే సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు రహీం. రాష్ట్ర ఉపాధ్యక్షులు పండరి. హనుమంతరావు పాటిల్. రామ్ పాటిల్. తదితరులు పాల్గొన్నారు.



# చింతపల్లిలో ఘనంగా రథ సప్తమి వేడుకలు.

పెన్ పవర్, చింతపల్లి :
అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న విజ్ఞాన భారతి పాఠశాల (బి.వి. కె)లో రధసప్తమి కార్యక్రమం నిర్వహించా రు. పాఠశాల ప్రధానాచార్యులు పి. వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాఘ శు ద్ధ సప్తమి రోజున సూర్య ని రథం ఉత్తర దిశకుతిరుగుతుందని అన్నారు. అలాగే ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ సప్తమి రోజున సామూ హిక రధసప్తమి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా సూర్య భగవంతునికి పూజలు నిర్వహించి, సూర్య నమ స్కారములు అందరితో చేయించ డం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో విజ్ఞాన భారతి పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కే రాజారావు , పాఠశాల కరస్పాండెంట్ జి. మోహన్ రావు ఖండాకార్యవర్గ కే శ్రీను , ఉపాధ్యా యులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థు లు తో పాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సోములు ప్రమాణ స్వీకారం

పెన్ పవర్, గోపాలపట్నం::గత నాలుగు దశాబ్దాలు క్రితం తెదేపా కార్యకర్తగా ప్రయాణాన్ని ప్రారంభించి వార్డు అధ్యక్షులు గాను ఇంకా మరెన్నో పదవులను అలంకరించి ఆ పదవులకె వన్నె తెచ్చి నేడు పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ప్రోత్సాహం తొ తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతొ నేడు విశాఖ పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధిగా విశాఖ ఇన్చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి సమక్షంలో ఆదివారం ప్రమాణ స్వీకారం చేసారు,ఈ సందర్భంగా విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, వివిధ సంస్థల,సంఘాల ప్రతినిధులు మహిళా సంఘాల నాయకులు సోములును శాలువాలు కప్పి,పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు,ఈ సందర్భంగా సోములు మాట్లాడుతూ పార్టీలో నాలుగు శతాబ్దాలుగా ఉన్నానని, స్వతహాగా నేను ఎన్టీఆర్ అభిమానినని పార్టీ ప్రారంభం నుండి పార్టీ లొ ఉన్నానని ఇప్పటికీ నేను ఎన్టీఆర్ కు వీరాభిమానినని అన్నారు,కార్యక్రమంలో సోములు అనుచరులు అభిమానులు పాల్గొన్నారు.

# అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

పెన్ పవర్,ˇ గోపాలపట్నం::నేడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాంసం, చేపలు, రొయ్యలు దుకాణాలు,జంతువధ శాలలు మొదలగునవి తెరవరాదని, ఇటువంటి దుకాణాలకు గణతంత్ర దినోత్సవం జాతీయ పండుగ సందర్భంగా సెలవు ప్రకటించడ మైనదని దీనిని అతిక్రమిస్తే కఠిన చర్యలు కు గురవుతారని జివిఎంసి ప్రధాన వైద్యాధికారి తెలియపరచి నట్లుగా పౌరసంబంధాల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు

# ఓటు హక్కు వజ్ర వజ్రాయుధం లాంటిది

**-తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు**

**-సీనియర్ ఓటర్లకు సత్కారం**



పెన్ పవర్, బిదేవరపల్లి ;
ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని దానిని సక్రమంగా వినియోగించుకోవాలని దేవరపల్లి మండల తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు పేర్కొన్నారు. దేవరపల్లి ఎంపీపీ మెయిన్ స్కూల్ నందు తాసిల్దార్ దేవరపల్లి వారి ఆధ్వర్యంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఓటర్లు సన్మానించి , కొత్త ఓటర్లు ను ఓటు విలువపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూల్ విద్యార్థులకు పోటీలు నిర్వహించి సర్టిఫికెట్స్ అందజేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని గ్రామంలో ఓటు విలువను తెలుపుతూ ర్యాలీ మరియు మానవహారం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం. శ్రీనివాస్, ఆర్ ఐ షేక్ కమల్, వీఆర్వో పండు బాబు, బి ఎల్ ఓ లు వీఆర్ఏలు సీనియర్ ఓటర్లు పాల్గొన్నారు.



# ఆదోని జిల్లా సాధన కై చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు విరామం ప్రకటించిన ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు

పెన్ పవర్, ఎమ్మిగనూరు
ఆదోని జిల్లాకై చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు తాత్కాలిక విరామం ప్రకటిస్తున్నట్లు ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు కమల గణేష్, శేఖర్ నాయుడు, ఉదయ్, రంగన్న,కాజా , ఆఫ్రిద్, రఘు, బతకన్న,సత్యనారాయణ రెడ్డి,పత్రికా విలేకరుల సమావేశం లో తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతాలలో విద్యా ,వైద్యం, త్రాగు, తాగునీరు ,పెండింగ్ ప్రాజెక్టులు, పరిశ్రమలు ,వలసల నివారణ, పశ్చిమ ప్రాంత అభివృద్ధి కొరకు ఆదోని జిల్లా కావాలని ,ఆదోని జిల్లా సాధనకై 48 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేసి ఆదోని జిల్లాగా ప్రకటించాలని 24 న బందు ప్రకటించడం జరిగిందని , ఈ బందుకు ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రజలు, వ్యాపార వర్గాలు, విద్యార్థి యువజన, ప్రజాసంఘాలు ,పోలీస్ వారు, ఉద్యోగులు స్వచ్ఛందంగా బందుకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, మరియు రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఆదోని నీ జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసేంతవరకు ఉద్యమాలు ఆపే ప్రసక్తి లేదని ,త్వరలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బాలరాజు, నరసన్న, అమరేష్,ఎల్లప్ప, ప్రసాద్, నీలకంఠప్ప, తదితరులు పాల్గొన్నారు

# హలో నిరుద్యోగి చలో విజయవాడ

**ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జనవరి 30న విజయవాడలో జరిగే నిరుద్యోగ రణభేరిని జయప్రదం చేయాలని- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కే శ్రీనివాసులు**



పెన్ పవర్, మంత్రాలయం
మంత్రాలయంలో నిరుద్యోగ రణభేరి వాల్ పోస్టర్లను జిల్లా కార్యదర్శి కే శ్రీనివాసులు జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు బాబు షూరిటీ- జాబ్ గ్యారెంటీ ప్రచారం నిర్వహించి ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి 2 జనవరిలు పూర్తి అవుతున్న జాబ్ కేలండర్ ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తూ ప్రకటనలకే పరిమితం అవుతూ ఉన్నారు. తప్పా నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని నిరుద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ప్రభుత్వం మెడల్వంచి జాబ్ క్యాలెండర్ సాధించుకోవడం కాకుండా వాలంటీర్ వ్యవస్థను కొనసాగించాలని, నిరుద్యోగ భృతిని రాబట్టడం కోసం ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులకి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆధ్వర్యంలో జనవరి 31 న నిరుద్యోగ రణభేరి పేరుతో చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో నిరుద్యోగులు యువతి ,యువకులు పాల్గొని నిరుద్యోగుల ఆక్రా శాన్ని కూటమి ప్రభుత్వానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని కావున అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ పటేల్ ,మండల కార్యదర్శి ఎం రాజు, నాయకులు జెర్మియా, చిన్న రాజు,హుస్సేన్ భాష, చట్నీహల్లి గ్రామ నాయకులు నవీన్, కుమార్ ,దావీదు, ప్రవీణ్ లు పాల్గొన్నారు..

# మృతుడి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం

**-మంత్రాలయం వైయస్సార్సీపి మండల అధ్యక్షులు జి .భీమ రెడ్డి**



పెన్ పవర్, మంత్రాలయం: మంత్రాలయం మండలం లోని రచ్చుమర్రి గ్రామంలో బోగా వీరేష్ మరణించడంతో ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో ఎల్లప్పుడూ అండగా ఉంటామని వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు జి. భీమిరెడ్డి. అన్నారు. ఆదివారం రచ్చుమర్రి గ్రామానికి చేరుకుని బోగా వీరేష్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , రాంపురం రెడ్డి సోదరుల తరుపున తక్షణ సహాయం కింద రూ 10 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకోబా, వైఎస్సార్సీపీ నాయకులు రోగప్ప, బొజ్జప్ప, నారయణ, తదితరులు ఉన్నారు

# చిన రాజప్పతో ముద్రగడ భేటీ...రాజకీయ సంచలనమేనా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** ముద్రగడ పద్మనాభం వైసీపీలో కీలక నేతగా ఉన్నారు. ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ మెంబర్ గా వ్యవహరిస్తున్నారు. నిమ్మకాయల చినరాజప్ప గత టీడీపీ హయాంలో హోం మంత్రిగా ఉన్నారు. 2019లో వైసీపీ వేవ్ ని సైతం తట్టుకుని గెలిచారు. 2024 ఎన్నికల్లో మళ్ళీ గెలిచినా ప్రస్తుతం ఆయన ఎమ్మెల్యేగానే ఉన్నారు. మంత్రి పదవులు ఏవీ దక్కలేదు. ఇదిలా ఉంటే ముద్రగడ ఆదివారం నేరుగా నిమ్మకాయల చినరాజప్ప ఇంటికి వెళ్ళి ఆయనతో భేటీ కావడం రాజకీయంగా సంచలనం అయింది.

**రెండు పార్టీల నేతలుగా :**

ఈ ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారుగా ఉన్నా రెండు పార్టీలకు చెందిన నేతలుగా ఉన్నారు. ఏపీలో చూస్తే వైసీపీ టీడీపీల మధ్య అగ్గి రాజుకున్న పరిస్థితి ఉంది. దాంతో ఎవరితో ఎవరు కలవాలని అనుకున్నా ఇబ్బందిగా మారుతోంది. గతంలో మాదిరిగా ఇతర పార్టీల నేతల ఇళ్లకు వెళ్ళి మాట్లాడుకోవడం మంతనాలు చేయడాలూ పూర్తిగా తగ్గిపోయాయి. దాంతో దాంతో ముద్రగడ వంటి ఒక కీలక నేత నేరుగా టీడీపీ కీలక నేతను కలవడాన్ని అంతా తలో విధంగా చూస్తున్నారు అని అంటున్నారు.

**మ్యాటర్ ఇదేనా :**

అయితే ఈ భేటీ స్నేహపూర్వకమైనదిగానే చెబుతున్నారు గత ఏడాది ముద్రగడ తీవ్ర అస్వస్తతకు గురి అయి ఆసుపత్రి పాలు అయ్యారు. ఆ సమయంలో ఆయనను చూడడానికి ఆసుపత్రికి నిమ్మకాయల చినరాజప్ప వెళ్లారు, అయితే వైద్యుల సూచనల మేరకు ఆయనను చూడకుండానే వెనక్కి వచ్చేశారు. అయితే తనను చూడాలని వచ్చిన నిమ్మకాయల చినరాజప్పను ఆసుపత్రి నుంచి బయటకు వచ్చి ఆరోగ్యం కుదుటపడిన తరువాత ముద్రగడ తానే వెళ్ళి కలవాలని అనుకున్నారు. అయితే అది ఇన్నాళ్ళకు వీలు పడింది అని అంటున్నారు. దాంతో ఇది కేవలం ఒక సాధారణ భేటీగానే చూస్తున్నారు.



**కూటమిని ఓడించేందుకు :**

ఇదిలా ఉంటే 2024 ఎన్నికల ముందు వైసీపీలో చేరిన ముద్రగడ కూటమిని ఓడించందుకు తీవ్రంగా ప్రయత్నించారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ని ఎమ్మెల్యే కానీయను అని శపధం పట్టారు. అక్కడ వైసీపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న వంగా గీతకు ప్రచారం చేసారు. ఒకవేళ వైసీపీ ఓడిపోతే తన పేరుని పద్మనాభ రెడ్డిగా మార్చుకుంటాను అని కూడా చెప్పి మరీ ఆ విధంగానే చేశారు. మొత్తానికి కూటమికి గట్టి ప్రత్యర్థిగా ఉన్న ముద్రగడ టీడీపీ సీనియర్ నేత మాజీ హోం మంత్రిని కలవడం అంటే రాజకీయంగా విశేషం అనే చెబుతున్నారు.

**పార్టీ బలోపేతానికి :**

ఇంకో వైపు చూస్తే గోదావరి జిల్లాలలో వైసీపీని బలోపేతం చేసే బాధ్యతలను ముద్రగడకు జగన్ అప్పగించారు. ఈ మధ్యనే తాడేపల్లికి వెళ్ళిన ముద్రగడ ఆయన కుమారుడు గిరితో జగన్ ఇదే విషయం మీద చర్చించారు అని ప్రచారం సాగింది. పైగా ముద్రగడ ఈ మధ్య ఆరోగ్య పరంగా కోలుకుని మళ్ళీ ప్రజా జీవితంలో యాక్టివ్ అవుతున్నారు. దాంతో పాటుగా కూటమి పాలనకు రెండేళ్ళ సమయం పూర్తి అవుతున్నందువల్ల ప్రజా వ్యతిరేకత నెమ్మదిగా వస్తోంది. దాన్ని క్యాష్ చేసుకోవాలని జగన్ దిశా నిర్దేశం చేస్తున్నారు. ఆ పనిలో చురుకుగా ఉన్న ముద్రగడ మధ్యలో నిమ్మకాయలను కలవడం మీదనే చర్చ సాగుతోంది. మరి ఈ స్నేహపూర్వకమైన భేటీ అయితే రాజకీయంగా వైరల్ అవుతోంది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# వీరే ఈ ఏడాది పద్మశ్రీలు.. తెలంగాణ నుంచి ఇద్దరు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏటా మాదిరిగానే గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది. భారత నాలుగో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీకి ఈసారి 45 మందిని ఎంపిక చేసింది. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణకు రెండు పురస్కారాలు దక్కినా, ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ఒక్కరికీ రాలేదు. తమిళనాడు నుంచి ఏకంగా ఐదుగురిని అవార్డు వరించింది. తెలంగాణలో.. హైదరాబాద్ కు చెందిన డాక్టర్ కుమారస్వామి తంగరాజ్ తో పాటు మామిడి రామారెడ్డిలను పద్మశ్రీ వరించింది. వీరిలో కుమారస్వామి సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మైక్రో బయాలజీ (సీసీఎంబీ) శాస్త్రవేత్త. 30 ఏళ్లుగా ఈ ప్రతిష్ఠాత్మక సంస్థలో విధులు నిర్వర్తిస్తున్నారు. అంతర్జాతీయంగా ప్రఖ్యాతిగాంచారు. మనుషుల పరిణామ క్రమం, జన్యు సంబంధ వ్యాధులపై పెద్దఎత్తున పరిశోధనలు చేశారు. మరోవైపు రామారెడ్డి పశు సంవర్ధక, పాడిపరిశ్రమలో చేసిన ప్రయత్నాలకు పురస్కారం దక్కింది. ఇక పురస్కారాల పూర్తిజాబితా విడుదల కావాల్సి ఉంది. మొత్తం 54 మందికి పద్మశ్రీ ఇచ్చినట్లుగా తెలుస్తోంది.

**రాష్ట్రాల వారీగా ఇలా...**

అంకెగౌడ, సురేశ్ హన్గవాడి (కర్ణాటక), అర్మిడ ఫెర్నాండెజ్, బ్రికల్యాభట్, రఘువీర్ తుకారాం ఖేద్కర్ (మహారాష్ట్ర), భగవాన్ దాస్ రాయికర్, కైలాశ్ చంద్రపంత్ (మధ్యప్రదేశ్), బ్రిజ్ లాల్ భట్ (కశ్మీర్), బుద్రి తాటి (ఛత్తీస్ గఢ్), చరణ్ హెంబ్రామ్ (ఒడిశా), చిరంజిలాల్ యాదవ్ (ఉత్తర్ ప్రదేశ్), ధార్మిక్ లాల్ చునిలాల్ పాండ్యా (గుజరాత్), గప్రుద్దీన్ మెవాటి జోగి (రాజస్థాన్), హాలీవార్ (మేఘాలయ), ఇంద్రజిత్ సింగ్ సిద్దు (చండీగఢ్), కె.పఙ్నీవెల్ (పుదుచ్చెరి), ఖేమ్రాజ్ సుంద్రియాల్ (హరియాణా), కొల్లక్కయిల్ దేవకి అమ్మాజీ (కేరళ), మహేంద్ర కుమార్ మిశ్రా (ఒడిశా), మిర్ హాజీభాయ్ కసమ్ బాయ్ (గుజరాత్), మోహన్ నాగర్ (మధ్యప్రదేశ్), నరేష్ చంద్రవర్మ(త్రిపుర), నీలేష్ చంద్ర మండేవాలా (గుజరాత్), నూరుద్దీన్ అహ్మద్ (అసోం), ఒతువర్ తిరుత్తణి స్వామినాథన్ (తమిళనాడు), పద్మ గుర్మీత్ (లద్దాఖ్), షోకిలా లెక్తెపి (అసోం), పుణ్యమూర్తి నటేషణ్ (తమిళనాడు), ఆర్.క్రిష్ణన్ (తమిళనాడు), రఘుపత్ సింగ్ (యూపీ), రాజ స్తపతి కలియప్ప గౌండర్ (తమిళనాడు), రామచంద్ర గోద్బలే (ఛత్తీస్‌గఢ్), ఎస్జీ సుశీలమ్మ (కర్ణాటక), సంగ్యుసంగ్ పొంగెరన్ (నాగాలాండ్), షఫీషాక్ (కశ్మీర్), దేవ్బా లాడ్ (మహారాష్ట్ర), శ్యాంసుందర్ (యూపీ), సింహాచల్ పాత్రో(ఒడిశా), టాగరామ్ భీల్ (రాజస్థాన్), తేచి గుబిన్ (అరుణాచల్ ప్రదేశ్), తిరువర్రూర్ భక్తవత్సలం (తమిళనాడు), విశ్వబంధు (బిహార్), ముమ్నామ్ జాత్ర సింగ్ (మణిపుర్).

# ప్రపంచాన్ని ట్రంప్ వణికిస్తుంటే.. పెద్దన్నను ప్రకృతి షాకిస్తోంది

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏ ముహుర్తంలో డొనాల్డ్ ట్రంప్ ను రెండోసారి అమెరికాకు అధ్యక్షుడిగా అమెరికన్లు ఎన్నుకున్నారో కానీ.. అప్పటి నుంచి ప్రపంచ దేశాలకు ఆయనో పెద్ద పీడగా మారారు. అమెరికా ఫస్ట్ పేరుతో ఆయన చేస్తున్న చేష్టలు.. తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచానికి కొత్త తిప్పలు తీసుకొస్తున్న పరిస్థితి. ఇటీవల కాలంలో ఎప్పుడూ లేని విధంగా అగ్రరాజ్య అధిపతి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అభినవ తుగ్లక్ మాదిరి ఆయన నిర్ణయాలు ఉంటున్నాయన్న విమర్శలు అంతకంతకూ పెరుగుతున్నాయి.అమెరికా శ్రేయస్సు కోసం.. దాని భవిష్యత్తు కోసం అవసరమైతే తాము కోరుకున్న ఏ దేశమైనా తమలో కలిసిపోవాలి.. తమ పాదాక్రాంతం కావాలన్నట్లుగా ఆయన వ్యాఖ్యలు వెగటు పుట్టిస్తున్నాయి. నిలకడ లేని విధానాలు.. నిర్ణయాలతో ప్రపంచ దేశాలు ఆగమాగం అవుతున్న పరిస్థితి. ఇలా ప్రపంచాన్ని ట్రంప్ వణికిస్తుంటే.. ఆ దేశాన్ని మాత్రం ప్రకృతి గజగజలాడేలా చేస్తోంది. ఊహించని రీతిలో చోటు చేసుకున్న వాతావరణ మార్పులు అమెరికాకు షాకులుగా మారాయి. భారీ మంచు తుఫాను ఆ దేశాన్ని వణికిస్తోంది.దేశంలోని పలు ప్రాంతాల్లో.. భారీ మంచు ప్రజల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. మొత్తం 50 రాష్ట్రాల సముదాయమైన అమెరికాలో ప్రస్తుతం 18 పైగా రాష్ట్రాలు మంచు తుఫానుతో తీవ్రంగా ప్రభావితమవుతోంది. దేశ వ్యాప్తంగా దాదాపు 20 కోట్ల మంది ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. మంచు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బయట మొత్తం అడుగుల లోతున మంచు పేరుకుపోయింది. దీంతో జనజీవనం స్తంభించి పోయిన పరిస్థితి. పద్దెనిమిది రాష్ట్రాల్లో వాతావరణ అత్యవసర పరిస్థితిని విధించారు.ఫెర్న్ గా పేర్కొంటున్న ఈ తుఫాను ఆర్కిటిక్ బ్లాస్ట్ వల్ల ఉత్తర ధ్రువం నుంచి వీస్తున్న అతి శీతల గాలులే కారణంగా చెబుతున్నారు. రానున్న రెండు మూడు రోజుల్లో దీని తీవ్రత మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అతి తీవ్రమైన తుఫానుగా వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఆ దశాబ్దంలోనే అత్యంత దారుణమైన తుఫానుగా మారినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదంటున్నారు. దీంతో అక్కడి ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.ఎంతో అత్యవసరమైతే తప్పించి ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావొద్దన్న హెచ్చరికల్ని స్థానిక ప్రభుత్వాలు జారీ చేశాయి చాలా రాష్ట్రాల్లో విమాన సర్వీసులు ఆపేశారు. దాదాపు 10 వేల విమానాల సర్వీసులు నిలిచిపోయాయి. చాలా రాష్ట్రాల్లో స్కూళ్లు.. కాలేజీలకు సెలవులు ప్రకటించారు. నిత్యవసర వస్తువుల కోసం ప్రజలు ఎగబడటంతో దుకాణాల్లో వస్తువులు ఖాళీ అయిపోయాయి. అత్యవసర సేవలకు అంతరాయం ఏర్పడిన పరిస్థితి.ఓక్లహామా నుంచి బోస్టన్ దాకా 1500 మైళ్ల మేర తీవ్ర తుఫానుకు ప్రభావితమైన పరిస్థితి. నార్త్ డకోటాతో సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు మైనస్ 20 నుంచి మైనస్ 40కు పడిపోయాయి. దీంతో వాహనాలు కూడా నడవని పరిస్థితి. టెక్సాస్స నుంచి వర్జీనియా వరకు భారీగా కురుస్తున్న మంచుతో అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీ మొదలు కొని వాణిజ్య రాజధాని న్యూయార్క్ సైతం మంచులో కూరుకుపోయిన పరిస్థితి.అతి శీతల గాలులు భారీగా వీస్తున్న నేపథ్యంలో చాలా చోట్ల చెట్లు.. కరెంటు స్తంభాలు నేలకు ఒరుగుతున్నాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నపరిస్థితి. చలి తీవ్రతకు తాళలేక అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక్క శుక్రవారమే అమెరికా వ్యాప్తంగా 95 వేలకు పైగా కరెంటు కోతలు నమోదయ్యాయి. వీటిల్లో 37 వేలకు పైనే టెక్సాస్ లో చోటు చేసుకున్నాయి. మొత్తంగా ప్రకృతి కన్నెర్ర అగ్రరాజ్యాన్ని.. అగ్రరాజ్య ప్రజల్ని వణికిపోయేలా చేస్తున్న పరిస్థితి.

# పూలు కురవలేదు కానీ వీరి పెళ్లిలో మంచు కురిసింది.. సో స్పెషల్

**హైదరాబాద్ పెన్ పవర్:** శుక్రవారం వసంత పంచమి వేళ.. ఈ ఆలయంలో పెళ్లి చేసుకొని కొత్త జీవితాన్ని ప్రారంభించాలని భావించిన పలువురు అందుకు తగ్గట్లే ప్లాన్ చేసుకున్నారు.రీల్ సీన్ కు ఏ మాత్రం తగ్గని ఈ రియల్ సీన్ ను.. రానున్న రోజుల్లో ఏదైనా సినిమాలోకి ఇట్టే వాడేయొచ్చు. విన్నంతనే చలి వణుకు పుట్టొచ్చు కానీ.. మొత్తం చదివిన తర్వాత మాత్రం ఈ తరహాలో పెళ్లి చేసుకోవాలంటే కోట్లాది రూపాయిలు ఉన్నా కుదరదు.. కేవలం ప్రకృతి మాత్రమే ఈ తరహా స్క్రిప్టు రాస్తుందని చెప్పాలి. పరమ శివుడు.. పార్వతిలు స్వయంగా పెళ్లి చేసుకున్నట్లుగా చెప్పే ప్రదేశంగా ఉత్తరాఖండ్ లోని జంగల్ చట్టిలోని త్రియుగినారాయణ టెంపుల్ ఫేమస్. అందుకే.. కొత్తగా పెళ్లిళ్లు చేసుకోవాలని అనుకునేవాళ్లు.. ఈ ఫేమస్ ఆలయంలో పెళ్లిళ్లు చేసుకోవటానికి ఆసక్తిని చూపుతుంటారు.శుక్రవారం వసంత పంచమి వేళ.. ఈ ఆలయంలో పెళ్లి చేసుకొని కొత్త జీవితాన్ని ప్రారంభించాలని భావించిన పలువురు అందుకు తగ్గట్లే ప్లాన్ చేసుకున్నారు. ఇందులో భాగంగా పలు జంటలు.. వారి కుటుంబ సభ్యులు ఈ గుడడికి ప్రయాణమయ్యారు. అయితే.. ఇటీవల కాలంలో భారీగా కురుస్తున్న మంచుతో అక్కడి రోడ్లు మొత్తం బ్లాక్ అయ్యాయి. పెద్ద ఎత్తున ట్రాఫిక్ జాం నెలకొంది. దీంతో ముందుకు వెళ్లలేని పరిస్థితి. ఓవైపు దట్టంగా కురుస్తున్న మంచు. మరోవైపు ఎంతకూ ముందుకు కదలని వాహనాలు. ముహుర్తం ముంచుకొస్తున్న వేళలో.. వధూవరులు, వారి కుటుంబ సభ్యులు తాము ప్రయాణిస్తున్న వాహనాల్ని విడిచి పెట్టి.. ఆలయానికి నడుచుకుంటూ వెళ్లారు. భారీగా మంచు కురిసే వేళలో.. పెళ్లి చేసుకున్నాయి కొన్ని జంటలు. అలాంటి కోవలోకే వస్తుంది మేరఠ్ కు చెందిన సూరజ్.. దీక్షల పెళ్లి. సాధారణంగా ఘనంగా పెళ్లిళ్లు చేసుకునే వేడుకల్లో పూల వర్షం కురిపిస్తుంటారు. అయితే.. ఇది ప్రకృతి రాసిన స్క్రిప్టు కావటంతో పూలకు బదులు..
మంచు తుంపరులుగా కురిసి.. అక్కడి వారందరికి జీవితంలో మర్చిపోలేని అనుభవాన్ని.. అనుభూతిని మిగిల్చింది. ఈ పెళ్లిని తమ జీవితంలో మర్చిపోలేమని.. పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పెళ్లికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.



# అనంతపురం జిల్లాకు ఏమైంది? 3 రోజులుగా కాకులు.. పావురాలు చనిపోతున్నాయి



**హైదరాబాద్ పెన్ పవర్:** అనూహ్యంగా చోటు చేసుకుంటున్న ఉదంతాలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఎందుకు జరుగుతున్నాయి? ఎలా జరుగుతున్నాయో అర్థం కాక సామాన్యులు తల పట్టుకుంటున్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి ఘటనల్ని తాము చూడలేదని చెబుతున్నారు. ఏపీలోని అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల్లో పావురాలు.. కాకులు ఇట్టే కిందకు పడి చనిపోతున్నాయి. అప్పటివరకు బాగున్నట్లే బాగుండి.. ఒక్కసారిగా చెట్ల మీద నుంచి పడి చనిపోతున్న విషాద ఉదంతాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. అనంతపురం జిల్లా శ్రీక్రిష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో మూడు రోజుల నుంచి పదుల సంఖ్యలో పావురాలు.. కాకులు చనిపోతున్న వైనం ఆందోళనకు గురి చేస్తోంది. ఎస్కేయూకు సమీపంలోని వనమిత్ర అటవీ ఉద్యాన పరిసరాల్లో పావురాలు సైతం ఇదే తరహాలో చనిపోతున్నాయి. అకస్మాత్తుగా చెట్ల మీద నుంచి కిందకు పడిపోతున్న వైనం ఆందోళనకు గురి చేస్తోంది.ఈ వరుస ఉదంతాలతో సామాన్యులు హడలిపోతున్నారు. ఈ నేపథ్యంలో శ్రీక్రిష్ణ దేవరాయల విశ్వవిద్యాలయం వ్రక్ష.. జంతుశాస్త్ర విభాగాలకు చెందిన ప్రొఫెసర్లు స్పందిస్తున్నారు. ఏఎన్ఎన్ ఇన్ ఫ్లూయెంజా వైరస్ కారణంగా ఈ పక్షులు చనిపోతున్నట్లుగా చెబుతున్నారు. చనిపోయిన కాకులు.. పావురాల్ని చేతులతో ముట్టుకోవద్దని.. వాటిని తాకితే శ్వాసకోశ.. కళ్లకలక లాంటి సమస్యలు తలెత్తే వీలుందని హెచ్చరిస్తున్నారు.ఇలా చనిపోయిన పక్షుల్ని నేరుగా తాకకుండా ఏదైనా వస్తువు సాయంతో గుంతలు తీసి.. అందులో పూడ్చేయాలని.. ఆ వస్తువుల్ని మళ్లీ వాడకుండా జాగ్రత్తలు తీసుకోవటం మంచిదని చెబుతున్నారు. లేదంటే.. వాటిని దహనం చేయటం కూడా మంచిదేనని సూచన చేస్తున్నారు.

# కారు ఆపకుండా వెళ్లిపోయిన హోంమంత్రి.. స్పాట్ నుంచే మాజీ ఎమ్మెల్యే ఫోన్..

**హైదరాబాద్ పెన్ పవర్:** అనకాపల్లి జిల్లాలో టీడీపీ అంతర్గత రాజకీయాలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా హోంమంత్రి అనిత వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పార్టీ నేతలు ఆ విషయాన్ని ఆమెకు ఫోన్ చేసి మరీ చెప్పేస్తున్నారు. మమ్మల్ని అవమానిస్తారా? అంటూ ఆగ్రహంతో ఊగిపోతున్నారు. మంత్రి అనకాపల్లి పర్యటన సందర్భంగా ఆదివారం చోటుచేసుకున్న ఓ సంఘటనకు సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ప్రస్తుతం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. ఆదివారం అనకాపల్లి వచ్చిన హోంమంత్రి అనితతో మాట్లాడేందుకు ఆయన ప్రయత్నించగా, మంత్రి కారు ఆపకుండా వెళ్లిపోయారు. ఈ విషయమై ఆయన నేరుగా హోంమంత్రికే ఫోన్ చేసి నిరసన వ్యక్తం చేశారు.

హోంమంత్రి అనితకు ఫోన్ చేసిన మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తమకు ఎదురవుతున్న అవమానాలపై ఏకరువు పెట్టారు. తాను ఎమ్మెల్యేని కాదన్న ఆలోచనతో చిన్నచూపు చూస్తారా? అంటూ సూటిగా ప్రశ్నించారు. తాను సహచర నేతలతో కలిసి మీతో మాట్లాడేందుకు రోడ్డుపై వేచి ఉన్నామని, కారు ఆపుతుండగా, డ్రైవర్ వెళ్లిపోవడం ఏంటని మంత్రికి ఫోన్ లో నిలదీశారు. అటువైపు నుంచి హోంమంత్రి మాట్లాడుతూ మిమ్మల్ని చూడలేదని, చూస్తే అలా వెళ్లిపోయేదాన్ని కాదని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఈ విషయమై మరింత ఘాటుగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ తాము మిమ్మల్ని తప్పు పట్టడం లేదని, మీ సిబ్బంది తీరు సరిగా లేదంటూ చెబుతున్నామని వ్యాఖ్యానించారు.



అనకాపల్లిలో టీడీపీ నేతలకు విలువ ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీ ఎమ్మెల్యే పీలా. ప్రభుత్వ కార్యక్రమాలపై తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదు. ఇటీవల అడ్డురోడ్డు డివిజన్ కార్యాలయం ప్రారంభించిన సమయంలో తమకు సమాచారం ఇవ్వలేదని ఆక్రోశం వ్యక్తం చేశారు. ముగ్గురు మంత్రులు పర్యటించిన ఆ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడికి సమాచారం ఇవ్వరా? అంటూ నిలదీశారు. పార్టీ పరువు పోతుందనే ఉద్దేశంతో తాము మంత్రుల పర్యటనకు రావాల్సివచ్చిందని వ్యాఖ్యానించారు. పరిస్థితి ఇలానే ఉంటే తాము అధినేత చంద్రబాబు వద్దే తేల్చుకుంటామని హెచ్చరించారు. మమ్మల్ని అన్నిరకాలుగా అవమానిస్తున్నారని, రోడ్డుపైకి లాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి అనకాపల్లి ఉత్సవాలకు పాసులు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

హోంమంత్రి అనిత, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఫోన్ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మంత్రితో మాజీ ఎమ్మెల్యే ఫోన్ లో మాట్లాడుతుండగా, అక్కడే ఉన్న కార్యకర్త ఎవరో ఆ వీడియోను రికార్డు చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. వీడియోలో మంత్రి అనిత మాట్లాడిన మాటలు కూడా స్పష్టంగా వినిపిస్తున్నాయి. ఇక గత ఎన్నికల్లో జనసేన నేత కొణతాల రామకృష్ణకు అనకాపల్లి సీటును కేటాయించారు. దీంతో చివరి నిమిషంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పోటీ నుంచి తప్పుకోవాల్సివచ్చింది. మరోవైపు పార్టీ అధికారంలోకి వచ్చిన నుంచి తనకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని మాజీ ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏడాదిన్నర తర్వాత తన ఆగ్రహాన్ని బహిరంగంగా వ్యక్తపరచడం చర్చనీయాంశంగా మారింది.

# సూర్యకుమార్ యాదవ్ ఫామ్ పై రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు

- టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌పై రోహిత్ శర్మ ప్రశంసలు
- సూర్య ఒక పెద్ద ఆటగాడని, అతని ఫామ్ జట్టుకు ఎంతో ముఖ్యమని వ్యాఖ్య
- అతడి అనూహ్య షాట్లు బౌలర్లపై తీవ్ర ఒత్తిడి పెంచుతాయన్న రోహిత్
- ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాటింగ్ శైలిని కూడా మెచ్చుకున్న హిట్ మ్యాన్
- ప్రపంచకప్ ఒత్తిడిని తట్టుకునే సత్తా జట్టుకు ఉందని ధీమా



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తిరిగి ఫామ్‌లోకి రావడంపై హిట్ మ్యాన్ రోహిత్ శర్మ ప్రశంసలు కురిపించాడు. సూర్య ఒక 'బిగ్ ప్లేయర్' అని, అతని ఫామ్ జట్టుకు ఎంతో మేలు చేస్తుందని అన్నాడు. స్వదేశంలో జరగనున్న టీ20 ప్రపంచకప్‌కు ముందు సూర్య లయ అందుకోవడం జట్టుకు చాలా కీలకమని అభిప్రాయపడ్డాడు. జియోహాట్‌స్టార్‌తో మాట్లాడుతూ రోహిత్ ఈ వ్యాఖ్యలు చేశాడు. "సూర్య లాంటి కీలక ఆటగాడు ఫామ్‌లో లేకపోతే జట్టు బ్యాటింగ్ లైనప్ బలహీనపడుతుంది. అతను నిలకడగా రాణించే ఆటగాడు. సూర్య తన అసాధారణ షాట్లతో ప్రత్యర్థి బౌలర్ల ప్రణాళికలను దెబ్బతీస్తాడు. బంతిని ఊహించని ప్రదేశాలకు తరలిస్తూ ఒత్తిడి పెంచుతాడు. అలాంటి ఆటగాడు ఫామ్‌లో ఉంటే జట్టు మొత్తం ఆత్మవిశ్వాసంతో ఉంటుంది" అని వివరించాడు. ఇటీవలే న్యూజిలాండ్‌పై జరిగిన మ్యాచ్‌లో సూర్య 82 పరుగులతో అజేయంగా నిలిచి, దాదాపు 23 ఇన్నింగ్స్‌ల తర్వాత అర్ధశతకం నమోదు చేసిన విషయం తెలిసిందే. సూర్యకుమార్‌కు ఆటపై మంచి అవగాహన ఉందని రోహిత్ తెలిపాడు. "ఐపీఎల్‌లో మేమిద్దరం కలిసి చాలా మ్యాచ్‌లు ఆడాం. ఆటలోని పరిస్థితులపై అతని స్పందన చాలా స్పష్టంగా ఉంటుంది. జట్టులోని ఆటగాళ్ల నుంచి అత్యుత్తమ ప్రదర్శన ఎలా రాబట్టాలో అతనికి బాగా తెలుసు" అని అన్నాడు. ఇదే సమయంలో యువ ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాటింగ్‌ను కూడా రోహిత్ మెచ్చుకున్నాడు. "అభిషేక్ కేవలం దూకుడుగా ఆడటమే కాదు, చాలా తెలివిగా బ్యాటింగ్ చేస్తున్నాడు. పవర్‌ప్లేలో అతను ఇచ్చే మెరుపు ఆరంభాలు జట్టుకు సగం పని పూర్తి చేస్తాయి. బౌలర్లను ఎదుర్కోవడానికి అతను నెట్స్‌లో చాలా కష్టపడతాడు" అని రోహిత్ పేర్కొన్నాడు. ప్రపంచకప్‌లో ఒత్తిడితో కూడిన క్షణాలు ఎదురైనా, వాటిని తట్టుకుని నిలబడే సత్తా భారత ఆటగాళ్లకు ఉందని ధీమా వ్యక్తం చేశాడు.

# సంజూకి డేంజర్ బెల్స్... రేసులోకి దూసుకొచ్చిన ఇషాన్ కిషన్!

- ఇషాన్ కిషన్ మెరుపు ఇన్నింగ్స్‌తో సంజూ శాంసన్ ఓపెనింగ్ స్థానంపై ఒత్తిడి
- అభిషేక్ శర్మతో కలిసి ఓపెనర్‌గా వస్తున్న సంజూ వరుసగా విఫలం
- ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న ఓపెనర్
- వరల్డ్ కప్ తుది జట్టులో స్థానానికి కివీస్ సిరీస్ సంజూకి కీలకం
- శాంసన్ టెక్నిక్‌పై మాజీ క్రికెటర్ డబ్ల్యూవీ రామన్ ఆసక్తికర వ్యాఖ్యలు




**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్‌కు సమయం దగ్గరపడుతున్న వేళ టీమిండియాలో ఓపెనింగ్ స్థానంపై ఆసక్తికర చర్చ మొదలైంది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ఓపెనర్‌గా సంజూ శాంసన్ వరుసగా విఫలమవుతుండగా, మరోవైపు ఇషాన్ కిషన్ (32 బంతుల్లో 76) మెరుపు ఇన్నింగ్స్‌తో తన పునరాగమనాన్ని ఘనంగా చాటాడు. దీంతో అభిషేక్ శర్మకు జోడీగా ఎవరిని బరిలోకి దించాలనే దానిపై తీవ్ర చర్చ కొనసాగుతోంది. టెస్టు, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను పక్కనపెట్టి మరీ సంజూ శాంసన్‌కు టీమ్ మేనేజ్‌మెంట్ ఓపెనర్‌గా అవకాశాలు ఇచ్చింది. గతంలో ఐదు మ్యాచ్‌లలో మూడు సెంచరీలు సాధించిన రికార్డుతో జట్టులోకి వచ్చిన శాంసన్, తనకిచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమవుతున్నాడు. కివీస్‌తో జరిగిన మ్యాచ్‌లలో కేవలం 10, 6 పరుగులకే ఔటయ్యాడు. ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో అతని బలహీనత మరోసారి బయటపడింది. గతంలో ఇంగ్లండ్ సిరీస్‌లోనూ జోఫ్రా ఆర్చర్ వంటి ఫాస్ట్ బౌలర్ల చేతిలో అవుటై తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరాడు. ఈ నేపథ్యంలో భారత మాజీ ఓపెనర్ డబ్ల్యూవీ రామన్.. శాంసన్ బ్యాటింగ్ టెక్నిక్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "బంతి వేగానికి తగ్గట్టు బ్యాట్ స్వింగ్ వేగాన్ని సర్దుబాటు చేసుకోనంత వరకు శాంసన్ నిలకడగా రాణించలేడు. ఒక కారును అన్నిచోట్లా, అన్ని సమయాల్లో ఒకే వేగంతో నడపలేం కదా" అంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశాడు.

ఇక, స్వదేశంలో జరగనున్న వరల్డ్ కప్ టైటిల్‌ను నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో ఉన్న భారత్‌కు ఈ సిరీస్ కీలకం. జట్టు కూర్పు దాదాపు ఖరారైనప్పటికీ, ఓపెనింగ్ స్థానంపై నెలకొన్న ఈ పోటీ తలనొప్పిగా మారింది. ఇవాళ జరిగే మూడో టీ20లో రాణించకపోతే సంజూ శాంసన్ ప్రపంచకప్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారే ప్రమాదం ఉంది.

# దెబ్బకు దిగొచ్చిన పాకిస్థాన్.. టీ20 ప్రపంచకప్‌కు జట్టు ప్రకటన

- టీ20 ప్రపంచకప్ కోసం 15 మంది సభ్యుల జట్టును ప్రకటించిన పీసీబీ
- బహిష్కరణ ఊహాగానాలకు తెరదించుతూ టోర్నీలో పాల్గొంటున్నట్లు వెల్లడి
- సల్మాన్ అలీ అఘా సారథ్యంలో బరిలోకి దిగనున్న పాకిస్థాన్
- జట్టులోకి తిరిగి వచ్చిన బాబర్ ఆజం, షహీన్ అఫ్రిది
- పేసర్ హారీస్ రవూఫ్, వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్‌లపై వేటు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో తమ భాగస్వామ్యంపై నెలకొన్న సందిగ్ధతకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తెరదించింది. బంగ్లాదేశ్‌కు మద్దతుగా టోర్నీని బహిష్కరిస్తుందన్న ఊహాగానాలను పక్కనపెడుతూ ఇవాళ 15 మంది సభ్యులతో కూడిన జట్టును అధికారికంగా ప్రకటించింది. సల్మాన్ అలీ అఘా సారథ్యంలో పాక్ జట్టు ఈ మెగా టోర్నీలో బరిలోకి దిగనున్నట్లు స్పష్టం చేసింది. ఇటీవల బంగ్లాదేశ్ ఈ టోర్నీ నుంచి తప్పుకోవడంతో, ఆ దేశానికి మద్దతుగా పాకిస్థాన్ కూడా అదే బాటలో పయనిస్తుందని ప్రచారం జరిగింది. అయితే, టోర్నీ నుంచి వైదొలిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఐసీసీ హెచ్చరించిన కొద్ది గంటల్లోనే పీసీబీ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఆకిబ్ జావెద్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ, హెడ్ కోచ్ మైక్ హెస్సన్ ఆధ్వర్యంలో సమతూకంతో కూడిన, దూకుడైన జట్టును ఎంపిక చేసినట్లు పీసీబీ పేర్కొంది.

**తిరిగొచ్చిన బాబర్, షహీన్.. రవూఫ్, రిజ్వాన్‌లకు షాక్**

అభిమానులకు ఊరటనిచ్చేలా స్టార్ ప్లేయర్లు బాబర్ ఆజం, షహీన్ షా అఫ్రిది తిరిగి జట్టులోకి వచ్చారు. ఇటీవలి టీ20 సిరీస్‌లకు దూరమైన ఈ ఇద్దరు సీనియర్లు జట్టుకు ఎంతో స్థిరత్వాన్ని తీసుకువస్తారని భావిస్తున్నారు. బాబర్ రాకతో బ్యాటింగ్ లైనప్ బలోపేతం కానుండగా, షహీన్, నసీమ్ షా పేస్ దళాన్ని ముందుండి నడిపించనున్నారు.

అయితే, ఈ జట్టు ఎంపికలో కొన్ని అనూహ్య నిర్ణయాలు కూడా ఉన్నాయి. స్టార్ ఫాస్ట్ బౌలర్ హారీస్ రవూఫ్‌పై సెలక్టర్లు వేటు వేశారు. 2025 ఆసియా కప్‌లో ఫామ్ కోల్పోవడం, ఫిట్‌నెస్ సమస్యల కారణంగా అతడిని పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. అలాగే, బిగ్ బాష్ లీగ్‌లో పెద్దగా రాణించని సీనియర్ వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్‌కు కూడా జట్టులో చోటు దక్కలేదు.

**పాకిస్థాన్ జట్టు:** సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, బాబర్ ఆజం, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, ఖవాజా మహ్మద్ నఫాయ్ (వికెట్ కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ సల్మాన్ మీర్జా, నసీమ్ షా, సాహిబ్జాదా ఫర్హాన్ (వికెట్ కీపర్), సైమ్ అయూబ్, షహీన్ షా అఫ్రిది, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్ (వికెట్ కీపర్), ఉస్మాన్ తారిఖ్.



రుహానీ శర్మ
అప్రయత్నమైన
దయ

# టాప్ టెక్నీషియన్లు హీరోగానూ సక్సెస్ అయ్యేనా?



టెక్నీషియన్లు మ్యాకప్ వేసుకుని నటులుగా తెరంగేట్రం చేయడం కొత్తేం కాదు. చాలా కాలంగా కొనసాగుతున్నదే. తాజాగా మరికొంత మంది టెక్నీషియన్లు హీరోలగా ఎంట్రీ ఇస్తున్నారు. ఓసారి ఆ వివరాల్లోకి వెళ్తే సంగీత ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను సంపాదించుకున్నరాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ -ఎల్లమ్మ-తో హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఎప్పటి నుంచో మనసులో నటించాలి అనే కోరిక ఉన్నా ఇంత కాలం పెదవి దాటి రాలేదు. -ఎల్లమ్మ-కు హీరో సెట్ అవ్వకపోవడంతో? అందుకోసం తానే హీరోగా మారుతున్నాడు. ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ హీరో కం మ్యూజిక్ డైరెక్టర్ గా పని చేస్తున్నాడు. ఇందులో డప్పు కళాకారుడిగా కనిపించనున్నాడు. అలాగే పాన్ ఇండియా డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కూడా నటుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. -డీసీ- సినిమాతో హీరోగా తెరంగేట్రం చేస్తున్నాడు. సినిమాలో ఆయనకు జోడీగా వామిగా గబ్బి నటిస్తోంది. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది. ఈ సినిమా తర్వాత లోకేష్ నటుడిగా కొన సాగుతుడా? లేదా? అన్నది చూడాలి. అలాగే మాలీవుడ్ డైరెక్టర్ అభిషన్ జీవింత్ -విత్ లవ్- తో హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఇదొక రొమాంటిక్ లవ్ స్టోరీ. ఇందులో అనస్వర రాజన్ హీరోయిన్ గా నటిస్తోంది. మదన్ ధర్శకత్వం వహిస్తున్నాడు. వచ్చే నెలలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే టాలీవుడ్ కోరియోగ్రాఫర్ యష్ ని హీరోగా పరిచయం చేసే బాధ్యత స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు తీసుకున్నారు. యశ్ హీరోగా -ఆకాశం దాటి వస్తావా- అనే చిత్రాన్ని రాజుగారు ప్రారంభించి చాలా కాలమవుతోంది. శశి కుమార్ ని డైరెక్టర్ గా ఎంచుకున్నారు. కానీ ఈ సినిమా ఏ దశలో ఉందో? తెలియదు. ప్రకటించి చాలా కాలమవుతుంది. రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైంది. కానీ షూటింగ్ పూర్తయిందా? అసలు ఈ సినిమా ఉందా? రద్దయిందా? అన్నది కూడా క్లారిటీ లేదు. అలాగే ఫైట్ మాస్టర్ ఫీటర్ హెయిన్స్ హీరోగా ఓ సినిమా చేస్తున్నట్లు ప్రకటన వచ్చింది. కానీ ఆ సినిమా ప్రారంభమైందా? లేదా? అన్నది తెలియదు. ఈ చిత్రానికి వెట్రీ మారన్ డైరెక్టర్ గా ఫిక్స్ అయ్యారు. ప్రభుదేవా కూడా తొలుత కొరియోగ్రాఫర్ గానే పని చేసాడు. ఆ తర్వాతే నటుడిగా, దర్శకుడిగా తెరంగేట్రం చేసి సక్సెస్ అయ్యాడు. రాఘవ లారెన్స్ కూడా కొరియోగ్రాఫర్ గానే ఎంట్రీ ఇచ్చి దర్శకుడిగా, హీరోగా సక్సెస్ అయిన సంగతి తెలిసిందే.



సన్‌లైట్ ఎల్లో చీరలో ఆకాంక్ష పూరి అప్రయత్నంగా సొగసును ప్రసరిస్తుంది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com